Regd No. N. 45 / M 3813

వెల ఒక అణా

గోలకొండపత్రిక

102807

ప్రతి సోమ, గురు వారములందు హైదరాబాదు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౪ హైదరాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమసం॥ వైశాఖ బ॥ ౧౩ (౨౭-౫-౧౩౪౯ ఫ.) సోమవారము సంచిక ౮

నార్వికును మిత్రమండలి ఆక్రమించుట

ఫ్లాండర్సునుండి బ్రిటిషు సేనలను మరలించుట

బెల్జియంలో యుద్ధమింకను సాగుచుండుట

౧౮౪౦ మే ౨౮వ తేదినుండి ౨౯వ తేదివరకు వచ్చినవార్తలనుబట్టి తెలియు మొదటిసంగతి బెల్జియంలో బెల్జియంరాజు తన మంత్రివర్గము యొక్క సలహాపై యుద్ధము చాలించవలసినదిగ తమసేనల కాజ్ఞాపించగా బెల్జియం సేనలు యుద్ధము మానవలసి యున్నను. కాని బెల్జియం మంత్రివర్గము తమరాజు చేసిన ద్రోహమును ప్రజలకు అంటగట్టుటకు వీలులేదనియు, తాము తమసంపూర్ణ మనస్సుతో సహాయ సంపత్తిని చేర్చుకొనుచు మిత్రమండలిపక్షమునే యుండగలమనియు నిశ్చయించుకొనిరి. ఆదే ప్రకారము బెల్జియంసేనలు కొన్ని మిత్రమండలివారి సేనలవెంట పోరాడుచున్నవి. బెల్జియం ప్రధాని మంత్రివర్గాభిప్రాయమును మే ౨౮వ తేదినాటి బ్రాడ్ కాస్టు ఉపన్యాసములో వెల్లడించినారు. ఫ్రెంచి ప్రధాని రీనాడ్సు గారు మే ౨౮వ తేదినాడు ఫ్రెంచి ప్రజల నుద్దేశించి బ్రాడ్ కాస్టు చేసిన ఒక ఉపన్యాసములో బెల్జియం రాజుచర్యను తెలిపి, మిత్రమండలిని తనకుతానై సహాయముకోరిన బెల్జియం రాజుగారిప్పుడు మిత్రమండలి యుద్ధమధ్యమున చాల కష్టస్థితిలో నుండగా తమకంత సహాయపడిన మిత్రమండలి సేనలకృతజ్ఞతనైనను తెలుపకయే బెల్జియం సేనలను యుద్ధము చాలించవలసినదని ఆజ్ఞాపించుట చాల ఘోరమని తెలిపిరి. ఇట్టిది ఇదివరలో నెన్నడును మారలేదనిరి. మే ౨౮వ తేది ఉదయమునుండి బెల్జియం సేనలను నమ్ముకొనక కేవలము బ్రిటిషు ఫ్రెంచి సేనలే యుద్ధము చేయుచున్నవనిరి.

ఇదే మే ౨౮వ తేదినాడు బ్రిటిషు పార్లమెంటు కామన్సుసభలో ప్రధాని చర్చిల్ గారు జరిగిన సంగతి తెలిపి బెల్జియం రాజుగారి చర్యపై విమర్శించ అవసరము లేదని, యుద్ధరంగములో బెల్జియం సేనల శౌర్య ధైర్య, సాహసములను పొగడి బెల్జియం ప్రభుత్వము బెల్జియం రాజుగారి చర్యను ఆమోదించుటలేదని తెలిపిరి.

మే ౨౮వ తేదినాడు ఫ్రాన్సు ప్రధాననగరమందు పారిసులో బెల్జియం శాసనసభ్యులగు సెనేటు చేంబరుల అధ్యక్షులును, అధికారులును కొందరు సభ్యులును సమావేశమై బెల్జియం ప్రభుత్వమునకే సానుభూతి చూపిరి. బెల్జియం పార్లమెంటు మున్ముందు సమావేశమై బెల్జియం రాజుగారి స్థితి శాసనదృష్టిలో ఎట్టిదో నిర్ణయించెదరు.

ఈలోగా బెల్జియం రాజుగారి యుద్ధవిరమణాజ్ఞ యిష్టము కాని కొందరు బెల్జియం సైనికాధికారులును, సైనికులును మిత్రమండలి సేనలతో చేరి యుద్ధముచేయుచున్నట్లు వార్తలు వచ్చుచున్నవి.

బెల్జియం రాజుగారి చర్యచే సముద్రతీరపు రేవుపట్టణమగు డన్కర్కు మార్గము జర్మను సేనలకు వదలబడినను, బ్రిటిషు ఫ్రెంచి సేనలు ఆరేవుపట్టణము జర్మనులకు చిక్కకుండ ఘోరముగ ప్రతిఘటించుచున్నవి. కలేరేవుపట్టణమున్ను డన్కర్కు రేవు పట్టణమున్ను జర్మనులకు చిక్కినట్లు దృఢమైనవార్త ఇంకను రాలేదు.

ఫ్లాండర్సు యుద్ధము

ఫ్లాండర్సులో యుద్ధము చాల ఘోరముగా నున్నది. ఇక్కడ ఒక్కచోట కొన్నిన్ని, మరియు ఈ రెండుస్థలముల మధ్యమందు 'కొండ శ్రేణి'ని పట్టుకొని మిత్రమండలిసేనలు ప్రతిఘటించుచున్నారు. ఈ శ్రేణి వద్దనుండో లిల్లీ ప్రాంతమును డన్కర్కు ప్రాంతమునుండి వేరుపరచు, ఇంతవరకు జర్మనులకు కొన్నిపట్టణము లనుపడి ఆ "గ్యాస్ శ్రేణి" లోనుండి చిక్కినవి. ఈ శ్రేణిక్రింద జర్మనులు ఫ్రెంచిసేనలను భేదించుకొని కొన్నిచోట్లకు చేరగా, ఫ్రెంచిసేనలు వాయవ్యదిశకు మరలించబడెను. ఇక ఇట్లుండగ డన్కర్కు ప్రాంతమున పెద్దమంత్రములతోటి జర్మను సేనలు చేరవీలులేకుండ జలమయము చేయబడినది. మొత్తముమీద మిత్రమండలిసేనలు జర్మనులు ముందుకుసాగకుండ నుగ్రప్రతిఘటన చేయుచున్నవి.

బ్రిటిషుసేనల మరలింపు

ఉత్తరమున జర్మనుసేనల ధాటికి తట్టుకొనలేక బ్రిటిషు ఫ్రెంచి సేనలు సముద్రతీరము వైపు మరలించబడినట్లు బ్రిటిషువారు చెప్పుచున్నారు. ఫ్లాండర్సునుండి బ్రిటిషుసేనలు అనేకములు బ్రిటను తీసికొనిపోయి చేర్చబడినవని మిత్రమండలివారి యుద్ధసామగ్రికూడ చాల వదలుకొనిపోవలసి వచ్చినదట.

జర్మనుసేనలకు ఆస్టెండు పట్టణము చిక్కినది. వారు డిక్స్ముడ్ చేరి, లీసీపట్టణమునుకూడ ఆక్రమించిరి.

బ్రిటిషు యుద్ధవిమానములు జర్మను విమానములనేకములను క్రిందకూల్చుటయేగాక జర్మనుసేనలకు చాలనష్టము కలిగించినవి.

బొంబాయిలో జర్మనుల అరెస్టులు

ఇపుడు బొంబాయినగరములో జర్మను స్త్రీలనుకూడ పట్టుకొని నిర్బంధములం దుంచుచున్నారు.

నార్వికును మిత్రమండలి సేనలాక్రమించుట

ఇట్లుండగ ఒక సంతోషవార్త ఏమనగా ఉత్తర నార్వేలో నార్వికును మిత్రమండలి సేనలు మే ౨౮వ తేది బ్రిటిషు యుద్ధనౌకల సహాయముతో పట్టుకొన్నవి. ఈ ప్రాంతమందలి ఇనుపగనులు అంతటితో మిత్రమండలి వశమైనవి.

రష్యాతో రాయబారాలు

రష్యాతో బ్రిటిషువారి రాయబారాలు నిర్విఘ్నముగా సాగుటలేదు. సర్ స్టాఫర్డు క్రిప్సుగారలవిమానములో రష్యాకుపంపబడినట్లు గతసంచికలో వినియుంటిమికదా! ఇపుడు రష్యా ప్రభుత్వమువారు తాము స్టాఫర్డు క్రిప్సుగారితో సంభాషించజాలమనియు, తమతో వాణిజ్యపు ఒడంబడికను ఏర్పరచుకొనవలెనని బ్రిటిషువారికిష్టమున్నచో, రష్యాలోని బ్రిటిషు రాయబారి అడగబడిక విషయమై సంభాషించుటకు అధికారమిచ్చిన చాలుననియు బ్రిటిషు ప్రభుత్వమువారికి తెలియబరచినారు.

టెలిగ్రాఫుశాఖ ప్రకటన

బెల్జియం, హాలెండులకు గ్రెంజ్లలకు పంపేటెలిగ్రాములను యునైటెడ్ లింక్డు ద్వారా పంపవలెననియు, ఈనోటులకు టెలిగ్రాములు సరిగాచేరునను నమ్మకములేదనియు, టపా, టెలిగ్రాఫులశాఖవారు తెల్పుచున్నారు.

గౌలిగూడలో సవార్కరువర్ధంతి

హైదరాబాదు (దక్కన్), తేది ౨౮

నిన్న ఇక్కడ గౌలిగూడ రామమందిరమందు సాయంకాలము "ప్రార్థన, సమస్కార మండలి" వారి యాజమాన్యమున హిందూ మహాసభాధ్యక్షులగు సవార్కరు గారి జన్మదినోత్సవము జరిగినది. సవార్కరుగారి గుణములను గూర్చి ప్రశంసాపద్యములు చదువబడినవి. తుదకు సవార్కర్ గారికి దీర్ఘాయురారోగ్యములు కోరు ప్రార్థన చానించబడెను.

నిలోఫర్ రాకుమారి

ముసూరి, మే ౨౮

నిలోఫర్ రాకుమారిగారు ఇక్కడ పురపాలకసంఘమువారి తోటలో పూలప్రదర్శనమునకు ప్రారంభోత్సవము జరిపిరి. ప్రదర్శనమును ఏర్పాటుచేసినవారు "ముసూరి తోట పని సంఘము" వారు.

రాకుమారిగారు తోటకురాగానే అధ్యక్షురాలు బేగం హామీదలీగారు స్వాగతమిచ్చిరి. కార్యదర్శిని ధాన్సలిగారు రాకుమారిగారి చేతికి పూలగుత్తి నిచ్చిరి.

రాకుమారిగారు బహుమానమిచ్చుచు ప్రదర్శనము చక్కగానున్నదని సంతోషము తెలిపిరి. అన్నిటిలోను మంచిపూలకు ఉద్దేశించిన నిలోఫర్ రాకుమారిగారి కప్పు కిబ్బాయిసనిగారికీయబడెను.

ప్రభుత్వపు ఆర్థికస్థితినిగూర్చి నిరాధార వదంతులు

బెంగాలు ప్రభుత్వ ప్రకటన

డార్జిలింగు, మే ౨౮

భారత ప్రభుత్వమువారియొక్కయు, రాష్ట్రీయ ప్రభుత్వములయొక్కయు ముఖ్యముగా బెంగాలు ప్రభుత్వముయొక్కయు ఆర్థికస్థితి సంతృప్తికరముగా నున్నదనియు, కొందరు స్వార్థపరులు వ్యాపింపజేయు వదంతులను నమ్మి ప్రజలు బ్యాంకులనుండి సొమ్ము తీసుకొనవలదనియు బెంగాలు ప్రభుత్వప్రకటన తెలుపుచున్నది. భయమునకు కారణమేమియు లేదని ప్రకటన తెలుపుచున్నది. ప్రజలు త్వరపడి బ్యాంకులనుండి సొమ్ము తీయుచో వాణిజ్యవ్యాపారములకు మాత్రమే గాక బ్యాంకులలో సొమ్ము దాచుకొన్నవారికి గూడ నష్టమని ప్రకటన తెలుపుచున్నది.

ప్రాచీన భారతదేశమున గణితశాస్త్రము

జగన్నాథపూరి శంకరాచార్యుల వారి ఉపన్యాసము

హైదరాబాదు (దక్కన్), తేది ౨౮

ఇక్కడ నైజాం కాలేజీలో తేది ౨౭వ తేదినాడు రైట్ ఆనరబిల్ సర్ అక్బర్ హైదరిగారి అధ్యక్షతన జరిగిన సభయందు జగన్నాథపూరి శంకరాచార్యులవారు ప్రాచీనభారతదేశమునకు గణితశాస్త్రమునగల ప్రఖ్యాతిని గురించి ఒక ఉపన్యాసమునొసగిరి. గణితశాస్త్రమునకు వేదములు మూలమని వారు చెప్పిరి. భారతదేశము నుండి ఈ శాస్త్రము అరేబియాకుపోయెననియు, అక్కడినుండి పాశ్చాత్యవిద్వాంసులు ఈ శాస్త్రమును నేర్చుకొనిరనియు చెప్పిరి. భారతదేశములో గణితశాస్త్రము గొప్పస్థితికి వచ్చియుండినపుడు పాశ్చాత్యదేశములలో ఆశాస్త్రము అందులో నంతటి అభివృద్ధినైనను పొందియుండలేదు. గణితపారంగతులైన భారతీయులు చాలవేగముగా లెక్కలువేయుచుండుటచూచి పాశ్చాత్యులు ఆశ్చర్యపడుదురు. ప్రాచీనభారతీయ గణితవేత్తలు చిరకాలము పరిశోధించి కొన్నిసిద్ధాంతములను సంస్కృతశ్లోకములలో రచించియున్నారు. వాటినిమనమిప్పుడు చూచుటలేదు. అందువలన పాశ్చాత్యపద్ధతుల ననుసరించు భారతీయ విద్యాపీఠముల విద్యార్థులు ఫలితములను తేల్చుటకై ఎంతో శ్రమపడవలసివచ్చుచున్నది.

ఇట్లు చెప్పి శంకరాచార్యులవారు పెద్ద ప్రమేయముల లెక్కలనువేయువిధమును చూపించి, లెక్కలలో ఎంతో సౌకర్యము నొసంగు దశాంశపద్ధతి భారతదేశములో పుట్టినట్టిదేయనిరి.

ఉపన్యాసప్రారంభములో సర్ అక్బర్ హైదరిగారు శంకరాచార్యులవారికి పూలమాలవేసిరి. ఉపన్యాసాంతమున వారు శంకరాచార్యులవారికి కృతజ్ఞతసర్పించి, భారతదేశ విద్యాపీఠములు ఈవిషయములో పరిశోధనజరిపించవలెనని చెప్పిరి.

సభకు మేజర్ యం.కే. నాయుడు, వారిసతీమణియు, ఇ. స్వెల్ల్యూ. స్లాటర్ గారును, నవాబ్ అలీ నవాజ్ జంగుగారు, యస్. టి. హాలిన్సుగారును వచ్చియుండిరి.

కాంగ్రెసు - సంస్థానములు

స్వరాజ్యము! (బ్రిటిషిండియాలో)

బాధ్యతాయుత ప్రభుత్వము!! (సంస్థానములలో)

ఈస్వాతంత్ర్య శంఖారావము భారతదేశమునకు చెందినదేకదా! అయినచో సంస్థానప్రజల స్వాతంత్ర్యసమరముయెడ అఖిలభారత కాంగ్రెసు వారి వైఖరియెట్లు, ఏ హేతువుల మారుతూవచ్చినది, సంస్థానములయెడ కాంగ్రెసువారి భావికార్యక్రమమెట్టిది — మొదలగువిషయములు చారిత్రికదృష్టితో విపులముగాచర్చించి పరిష్కరింపబడినది.

గ్రంథకర్త — (వెనుక అఖిలభారత కాంగ్రెసుకార్యవర్గసభ్యులును, అఖిలభారతసంస్థాన ప్రజామహాసభాధ్యక్షులును, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘాధ్యక్షులుగను)

శ్రీ॥ డా॥ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు

వెల ఆరు అణాలు.

హైదరాబాదు.

సోయాగింజలు

(త్రిపురపల్లి లక్ష్మయ్యగుప్తగారు.)

అనేక వత్సరములకు పూర్వమే పాశ్చాత్య దేశములవారు ప్రపంచమునకంతటికి [illegible] ఆహారమును పుష్టి నిచ్చునట్టియు విటమినులలో (ఏ. బి సి) విటమినులలో తీసిపోనట్టియు, ఆరోగ్యప్రదమైన ధాన్యములలో ముఖ్యమైనదని నిశ్చయించి యిల్లిచె గొనియాడబడి సౌమ్యవాతిశీతలములగు రష్యాలో ప్రధానాహారముగ గా . ఒనముచున్న సోయాగింజలనుగురించి మనభారతీయులు కొలదివత్సరములనుండి వాడుకలోనికి తెచ్చుచున్నారు. ఒక దేశప్రభుత్వమువారితో ప్రత్యేకవ్యవసాయముచే, నివి వాడుకలోనికి తేబడుచున్నవి. దీనిగుణములను గురించి యెన్నియో గ్రంధములు వ్రాయబడియున్నవి అనియుండగా మహానుభావులు కొంతమంది ఆచరణలోనికి తీసుకొనివచ్చి అనుభవముపై అనేకవ్యాసములు వ్రాసియుండిరి మరియు భారతదేశనాయక శిఖామణియును, ఋషిపుంగవుడును, దీనవత్సలుండునగు మహాత్మాగాంధివంటి ఆచరణపూర్వకముగా సులచే సహితము కొనియాడబడి, వీటిని ప్రజలు వాడుకలో తెచ్చుటకు గాను హరిజన, ఆంధ్ర మొదలగు పత్రికలలో వ్యాసములు ప్రచురించిన సంగతి అందరికి తెలిసినవిషయమే.

ఇందులో పప్పులలోకన్న రెండు రెట్లును, గోధుములకన్న మూడురెట్లును, బియ్యముకన్న అయిదురెట్లును బలజీవసత్వములను, పుష్టిని కలిగించునని పరిశోధనచే కనుగొనబడినది. భారతదేశమున అందు ఆంధ్రదేశమున మధుమేహపుటుమిసులు (జీవరేణువులు) రహితమైన బియ్యమును, గంజివార్చి పిష్టములను నభ్యాసముగల-ఆంధ్ర సోదరులకు బలమునొసగు కొమ దేనుపనికి సామర్థ్యముండదు. జీవహింస పనికిరాదు భారతీయులు నోరులేనిజంతువుల చంపితినుటకంటె, మాంసాహారమున్న ద్విగుణీకృత సుగణములనొసంగు శాకాహారమువరదగు ఈ సోయాగింజలనువాడి పుష్టినికలిగి ఆరోగ్యము బడయుదురని ఆశించుచున్నాను.

ఇందులో త్వరలో జీర్ణమయ్యె ప్రొటీన్సు ౪౦౦/౦ క్రొవ్వులు ౨౦౦/౦ కాల్షియమ్ లవణములు (ఫాస్పేట్సు) మొదలైనవి: ౫౦౦/౦ భాగములకలవు వీటికుగ్రములను గురించి యెన్ని యో [illegible] సోయాగింజలు [illegible] లోనుండి భోజనములలో సోయాగింజలు సుగుణ ప్రజలు [illegible] కొరకు [illegible] తెమ్ము [illegible] యాగింజలతో కిన్ని [illegible] అనేకాహారపదార్థములను తయారుచేసి యితరదేశములకు యెగుమతిచేసి గొప్పలాభము [illegible] చైనాదేశము [illegible] వీటిచే [illegible] పదార్థములు [illegible] లను చేసికొనవచ్చును. [illegible] సర్వోగ్యములకొనగు [illegible] పదార్థములను వాడుట [illegible] వాయుఫిరాయును.

సోయాగింజల నుపయోగించు పద్ధతులు

౧. [illegible] యాగింజలు-వీటిని యుడికించుటకు కష్టముగనుక [illegible] నానవేసిన సులభంగా [illegible] యుండును.

సోయాపప్పు వీటిలో [illegible] మొదలగు పప్పులవలె [illegible] కూరలు, పప్పు కూర, సాంబారు మొదలగునవిగాను మాంసాహారులలో సహితముపయోగించు కొనవచ్చును. బహురుచికరముగా యుండును. యీ పప్పును నానబెట్టి [illegible] కబ్బి పిండిలో మసాలాచేసి గారెలు [illegible] కొనవచ్చును.

౩ సోయాపాలు:-సోయాపప్పును అరగంట నానవేసి తను పరిశుభ్ర వచ్చినపిండికి మూడు రెట్లునీరుకలిపి [illegible] నిముషములు [illegible] బెట్టి వడియకట్టిన - వెల్లని పాలువచ్చును. యిది ఆవుపాలవలె నుండును. పిల్లలకు ఆవుపాలు, తల్లిపాలకన్న సుగుణములు మెండుగానిచ్చును వీటిలో [illegible] లేక యేదయిన పలుపదార్థములు (మామూలు [illegible]) తోడువేసిన [illegible] పెరుగుకన్న గట్టిగాతయారగును. దీనిలోనున్న కొద్దిపాటి రుచివాసన పోలగించుటకు [illegible] పొడిగాని, పంచదారగాని, నిమ్మపండురసముగాని, కలుపుకొనినయెడల బహురుచికరముగను ఆరోగ్యముగను వుండును యిట్లు తయారుచేయబడిన పెరుగును చైనాదేశీయులు నీరుపడియకట్టి కేకులుగాతయారుచేసి యితరదేశములకు ఎగుమతిచేసి అధికలాభమును గడించుచున్నారు.

౪. సోయాపిండి:-వేయించిన సోయాపప్పునుండి తయారుచేయబడినది. యిందులో ఒకపాలుకు నాలుగు పాళ్ళు గోధుమ, బియ్యం, లేక జొన్నపిండిగాని కలిపి రొట్టెలు, చపాతీలు దోసెలు. (అట్లు) చేసుకొనవచ్చును.

సోయాటోన.-ఇది ఎలెక్ట్రిక్ మూలముగా వేయించి పిండిచేయబడినది. [illegible] పిండిని [illegible] ఒక కప్పు [illegible] కలిపిన [illegible] అనుపానముగ తయారుచేసుకొన వచ్చును. [illegible] పంచదార, యాలకులపొడి, [illegible] పప్పు, [illegible] కలిపిన అస్వాదముగాయుండును.

౬. సోయాకాఫీ -కాఫీగింజలవలె సోయాగింజలను వేయించి [illegible] [illegible] యున్నది ఇది కాఫీ చేయుపద్ధతులవలె [illegible] చేసికొనవచ్చును కొన్ని సుగుణములనిచ్చు కాఫీ, టీ, మొదలగువాటికంటె యెన్నియో మడుగులు [illegible] శ్రేష్టము. ఈమాదిరి కాఫీ [illegible] సౌకర్యములు యెక్కువగా వాడుచున్నారు

గాన ఈ పద్ధతులను మన ఆంధ్రదేశములో [illegible] ప్రయత్నించవలెను, ఆహారము [illegible] ముఖ్యముగా [illegible]

(సేన)

భారతీయులకు వైస్రాయి గారి సందేశము

బ్రాడ్ కాస్టు ఉపన్యాసము

మే ౨౯వ తేదినాడు వైస్రాయిగారు బ్రాడ్ కాస్టు ఉపన్యాసములో భారతీయులకొక సందేశ మొసగిరి. ఫ్రాన్సులో జరుగుచున్న యుద్ధము యొక్క యిప్పటి అంశము ఏవిధముగ తెలుపను, మిత్రమండలివారు ఏ [illegible] దానిని సాధించుటకు [illegible]. ఈ యుద్ధమునకు [illegible] కొన్ని భారత సైన్యములు సేనావసేయములకూడ పోరాడుచున్నవని యు చెప్పిరి [illegible] ఈ యుద్ధములో బ్రిటిషువారికి భారతదేశమునుండి చాలసహాయము లభించినదనియు, ఇకముందుకూడ లభించగలదనియు చెప్పిరి భారతదేశ రక్షణకై సాధ్యమైనన్ని ఏర్పాటులన్నియును చేయబడునని చెప్పిరి.

తుదకు కొన్ని ఉపదేశములు చేసిరి మిత్రమండలి దేనికై పోరాడుచున్నదో దానికపజయము కలుగదను ధైర్యము గలిగియుండవలెను. లేనిపోని పుకారులను వ్యాపింపచేయరాదు. ప్రస్తుతమునకైనను మనవిభేదములు మరువవలెను. ప్రజాస్వామ్య [illegible] ఈ దేశభవిష్యత్తు ఉత్తమమని నమ్మియుండవలెను,

దేశనాయకుల అభిప్రాయములు

వైస్రాయిగారి ఉపన్యాసమునుగూర్చి అభిప్రాయమిచ్చుచు సి రాజగోపాలాచారిగారు వైస్రాయిగారు మున్ముందు [illegible] యుండవలెనని నారు. జిన్నాగారు మాత్రము జాతీయప్రభుత్వములో ముస్లిములకు సమానప్రాతిపదికపై కొర్కె [illegible] వారు.

శాసనసభ్యుల జీతాల వసూలు

ఇటీవల బొంబాయి బీహారు, సంయుక్త రాష్ట్రము, మధ్యరాష్ట్రములగవర్నర్లు ఆరాష్ట్రముల శాసనసభాసభ్యుల జీతాలను ఇకముందిచ్చుటలేదని ఆజ్ఞాపించినారు, ఈచర్యమంచిదికాదని రాజగోపాలాచారి, సత్యమూర్తి మున్నగువారలాక్షేపించినారు,

వర్షమువలన నష్టము

(స్వ వి)

అరుట్ల, తీర ౨౩

ఆత్రాఫుబల్దా జిల్లా, షర్కీ తాలూకాలోని అరుట్ల గ్రామంలో గడచిన తీర ౧౫వ తేది పడిన వర్షమువలన అరుట్లశ్రేణులకు చాలానష్టము కలిగినది. ఆనాడు రెండుదినములు వర్షము ఎడతెగక పడుటవలన, అగ్రామమునకు తూర్పుదిశన వున్న నారికేళంచెర్వునిండి అల్లుపారినది అల్లులో నీటిప్రవాహమున ఒకబర్రె, ౬ గొర్రెలు కొట్టుకొనిపోయి మరణించినవి గ్రామంలో పాతయిండ్లు గోడలు కూలబడినవి. యెండకాలము తయారయిన పరికోతలు మెదలువేసినవన్ని నష్టమయిపోయినవి. అందాజ 3 పుట్లవరివిస్స వర్ష ప్రవాహోఫికి కొట్టుకొనిపోయినది. అవిప్పనుండి అందాజ ౨పుట్ల వడ్లుగిల మెదమాత్రము దొరకినది. ఈయెడ తెగని వర్షమువలన గ్రామంలో అనేకులు అనేకవిధములుగా నష్టపడినారు.

ఆర్యసమాజ వ్యాఖ్యానములు

(ఒ. వి.)

సదాశివపేట, తీర ౨౦

౨౭-౫-౪౦ తేదినాడు పం. కర్మవీర్ ఆర్యోపదేశక్ గారు సాయంత్రం ౭౹ గంటల నుండి ౯ గంటలవరకు మనోహరముగ వ్యాఖ్యానము చేసిరి, మనప్రాచ్యులు విశ్వామిత్ర, వాల్మీక, గౌతమ, తులసీదాస్, రామదాస్ ఇత్యాది మహాపురుషుల జీవితముల నుడువుచు వీరలంచరను యెన్నియో ఘటనా ఘటనతత్వ కార్యములలో శిక్షణపని కృతకృత్యు లైరనియు,, తర్వాత యుగప్రవర్తక స్వామి దయానందులవారు శివలింగంబుపై ఒకఎలుక నెక్కుట గాంచి మరియు తమయింటిలో జరిగిన రెండు మరణావస్థల చూచి మిగుల దుఃఖితుడై నిత్యానిత్య వస్తువివేకమునకై యిల్లు వెడలి యెన్నికష్టములనైనా భరించి ఆర్యజాతిని పునరుద్ధరించిరనియు, చెప్పిరి.

౨౮-౫-౪౦ తేదినాడు పండితులవారు ఆధ్యాత్మిక విషయము సాయంత్రము ౭౹ గం. నుండి ౯ గం. వరకు చెప్పిరి.

ఆత్మయనే యజమాని శరీర రథారూఢుడై బుద్ధి సారధిగా, మనస్సు కళ్లెముగా, దశేంద్రియంబుల గుర్రములుగా సర్మపథమడై తన జీవన యాత్ర చేయుచున్నాడనిరి. సారధిగా యుండిన బుద్ధి జ్ఞానము గలదై యుండిన నేగాని, మరి కళ్లెమనే మనస్సు బలముగ నుండిననేగాని, విజయవంతముగ యాత్రగడవదు. ఆత్మాధీనమైబుద్ధి, బుద్ధియధీనమై మనస్సు, మనస్సుఅధీనమై గుర్రములు వుండిననేగాని రథము చెడుత్రోవలలో పోకుండ అత్యున్నత పదవికి పోజాలదనిరి.

శ్రీకృష్ణగ్రంథాలయ వార్షికోత్సవము

మానుకోట, ౨౭

గ్రంథాలయసభ్యులకు తెలిజేయుటయేమన గా ఇప్పటికి గ్రంథాలయముస్థాపించి రెండుసంవత్సరములు పూర్తికావచ్చినవి. ద్వితీయవార్షికోత్సవము జయప్రదముగా జరుపవలెను. చందాదారుల చందాలు చాల బకాయవున్నవి. గ్రంథాలయ అభిమానులు కేవుతీవు బకాయ చెల్లించగోరెదను. గ్రంథాలయములో మునుపటివలెనే పత్రికలు అన్నియు వచ్చుచునేయున్నవి(గ్రంథాలయ వార్షికోత్సవం విక్రమసం॥గ జ్యేష్ఠ శు౹౩ల రోజు జరుగును.

ఇట్లు గ్రంథాలయ కార్యదర్శి

శ్రీ వేణుగోపాలస్వామి వారి రథము

మానుకోట గ్రామములో వేణుగోపాలస్వామివారికి పూర్వము ఒకరథమువుండెను. అది శిధిలమైనది దానిస్థానమున మరియొకటివేయించవలెనని కొందరుఅభిమానులు ప్రోత్సహించుటచే నాలుగువందల రూపాయలు చందాలు వసూలు చేసి, రథము సగమువరకు చేయించిరి, మిగత సగము పూర్తికావలెను, మిగతపని పూర్తికాని యెడల ఇదివరకుచేసిన శ్రమఅంతేయు వృధాఅగును. వర్షములుకూడ ఆరంభమగుచున్నవి, వర్షకాలములో పనిచేయుటకు వీలుండదు. కావున మానుకోట తాలూకావాసులందరు తగుసహాయము చేసినయెడల యీవేసవిలో రథము పూర్తి అగును.

ఇట్లు
మానుకోటదేవాలయ రథం కమేటి
కార్యదర్శి

సైకిలుపైనుండి పడి మరణించుట

(ఒక విలేఖరి)

సంగారెడ్డి, (మెదకుజిల్లా(తీర ౨౩

౨౨-౫-౪౦ తా. రో॥ ౧౦ ఘంటలకు ఒక పిల్ల సైకిలునునడిపించుచు, ఫారకు విరిగినంతలోనే బ్యాలెన్సుఆపలేక క్రిందపడెను. అతనిని తక్షణం ఆసుపత్రికి తీసుకొనిపోవువరకు పరలోకగతుడయ్యెను. శవముకుఇంటివారికొప్పగించిరి

బాల్య వివాహము కొరకై ప్రచారము

(ఒక విలేఖరి) జనగామ, మే ౨౯

ఇచ్చట శ్రీయుత అవ్వారి ... గారు బాల్యవివాహము చేయవలయునని జనులకోరికను తెలుపు సంతకాలుచెయించుచున్నారు,

మంగోలుబుచ్చయ్యగారువచ్చి ఇదేప్రచారము చేయుచున్నారు

బాల్యవివాహ నిషేధ శాసన నిరసన తీర్మానము

వనపర్తి సంస్థానములో సనాతనధర్మ శాఖాసంఘమేర్పడుట

ది ౨౯-౫-౪౦న వనపర్తియందు శ్రీమాన్ నంబాకం రంగాచార్యులవారి యధ్యక్షతను శ్రీ హైదరాబాదు సనాతనధర్మ మహాసభా ప్రచారకపండితులుతర్క-వేదాంతవిశారద బ్ర॥ శ్రీ॥ముదిగొండ వెంకటరామ శాస్త్రులుగారి సరోశ్మోపన్యాసముతోకూడిన మహాసభలోని సనాతన హైందవ స్త్రీపురుషులెల్లరచే నేకగ్రీవముగా ఈక్రిందివిధముగా తీర్మానింపబడెను.

"ప్రస్తుతం శాసనసభలో విచారణయందున్న బాల్యవివాహ నిషేధశాసనమను బిల్లు సనాతన హిందూమత ధర్మాచార విరుద్ధంబేగాక మతస్వ స్వాతంత్ర్య భంగకరంబును, కలహకారణమును అగును కావున రాజభక్తిపరాయణులగు సనాతనహైందవప్రజల ధర్మరక్షణగావించుటకు సదరుబిల్లును త్రోసివేయుటకు ఏకగ్రీవముగా ప్రార్థించుచున్నాము,"

పిమ్మట ఈక్రిందివిధముగా అధికారవర్గముతో నొక సనాతన సర్మసంఘము శ్రీ హైదరాబాదుస్టేటు సనాతనధర్మ మహాసభకు శాఖగా యేర్పడెను:—

అధ్యక్షులు— నంబాకం రంగాచార్యులుగారు, ఉపాధ్యక్షులు—పల్లా రామకృష్ణనాథానులుగారు, కార్యదర్శులు— బి. రామచంద్రారావుగారు. వకీలు, కోశాధ్యక్షులు—ఉమామహేశ్వరయ్యగారు, కార్యనిర్వాహకులు— అనంతరామయ్యగారు, సుబ్రహ్మణ్యంగారు చన్నపరప్పగారు, కప్పగంతుల కృష్ణమూర్తిగారు, తంగిరాల వంశీధరయ్యగారు మున్నగువారు,

ఇట్లు హైదరాబాదుస్టేటు సనాతన
సర్మమహాసభ కార్యదర్శి

నిజామాబాదులో కలరా

నిజామాబాదు, తీర ౨౧

దాదాపు ఒకవారమునుండి ఇక్కడ కలరా వ్యాపించినది. ఇప్పుడుకొంతమంది దీనివలనమరణించినారు. ఇంకా జనులకు కలరాతగులుచునే యున్నది. ఇందుకుగాను టీకాలుతీయుచున్నారు. ఇందువలన ఈవ్యాధి కొంతతగ్గవలనువచ్చినది.

శేషాద్రిరమణకవులకు సన్మానము

(ఒక విలేఖరి) మానుకోట, మే ౨౭

౨౦-౫-౪౦ వతేద శేషాద్రిరమణకవులు మానుకోటవచ్చిరి. ఆరోజు గ్రంథాలయములో కొంతమంది భాషాభిమానులు సమావేశమైరి నిజామువిజయము (నవలా ప్రబంధము) ముందు ప్రకటింపబడు "గామనతం. జాతీయవాదము."అను పుస్తకమును గురించి సంభాషించిరి తర్వాత వారి "సామెతలు, లోకోక్తులు" అనుగ్రంథమునకు గ్రంథాలయమునుంచి పదిరూపాయిలనిచ్చి ప్రధానపోషకులు చేర్చినారు. వారు అరోజు గార్లగ్రామమునకు వెళ్లిరి

యుద్ధములో మిత్రమండలి విజయమునకై ప్రార్థనలు

బొల్లారం

౨౬-మే ౧౯౪౦ ఆదివారముకోజు బొల్లారం ఆర్యసమాజపక్షమున సమాజమందిరములో ప్రస్తుత మహాసంగ్రామమున బ్రిటిషుప్రభుత్వమునకు, మరియు వారి సహచరులకు విజయముకలుగు గాకయని ప్రార్థన సలుపబడినది

ఇట్లు
డా. సి ఆర్ రామకృష్ణారెడ్డివర్మ
సెక్రెటరి ఆర్యసమాజము
బొల్లారం (న)

ఖమ్మంమెట్టు

(ఒక విలేఖరి)

౨౬-౫-౪౦ వ శ్రీయుత అనుపూర్ణానందంగారి అధ్యక్షతన. వర్తకులు సమావేశమై బ్రిటిషు సామ్రాజ్యమునకు ప్రస్తుతము జరుగుచున్న యుద్ధములో జయముచేకూరు లందులకై ప్రార్థనలుజరిపి యీసంగతి పత్రికలలో ప్రకటింపజేయుటకు తీర్మానించనైనది,

హనుమకొండ

(ఒక విలేఖరి)

మ, ఘ.వ శ్రీ నిజాంప్రభువుగారి సర్మానుసరించి హనుమకొండ కిషన్పురములోనున్న భజనసమాజమువారు ౨౬-౫-౪౦ ఆదివారము నాడుపయ్యమ ౮-౩౦ నుండి ౧౧ ఘంటలవరకు నయీ నగరమునకు సమాపములోనున్న కొత్త శ్రీఆంజనేయ దేవాలయములో కలుసుకొనిరి.

ప్రస్తుతము జరుగుచున్న ఐరోపామహాసంగ్రామములో, మిత్రమండలివారి విజయమునకై ప్రత్యేకముగా రచియించిన పాటలతోను పద్యములతోను భజనలుసలిపి భగవత్ప్రార్థన గావింపబడెను, శేషాద్రిరమణకవులచే రచింపబడిన పద్యములుకూడ చదువబడెను,

ఇందు ముఖ్యముగా తామిరాలుశాఖవారు పాల్గొనిరి.

మానుకోట

(ఒకవిలేఖరి)

౨౬-౫-౪౦వతేదిని ఇక్కడ శ్రీకృష్ణగ్రంథాలయములో సభ్యుల సమావేశముజరిగెను అట్టి సమావేశములో ఈక్రిందితీర్మానము ఏకగ్రీవముగ అంగీకరింపబడెను.

"జర్మనీజేతీయులు అన్యాయముగా ఇతరదేశములతో యుద్ధముచేయుచు ప్రపంచమునందలి శాంతిభద్రతలను చెడగొట్టుచున్నారనియు మిత్రమండలివారు కేవలము న్యాయపక్షమున పోరాడుచున్నారనియు విశ్వసించుచున్నందున సర్వేశ్వరుడు మిత్రమండలికే జయముకూర్చుగాకయని ఈసభవారు మనఃపూర్తిగ ప్రార్థించుచున్నారు.

ఇతరచోట్లు

ఇట్లే మిత్రమండలివారికి యుద్ధములోవిజయము కలుగవలెనని, ప్రభువుగారి సర్మానుసరించి అన్ని జిల్లాలలోను ప్రార్థనలు సలుపబడెను. ఉస్మానాబాదు, ఔరంగాబాదు, గుల్బర్గా, బీదర్, పర్భనీ, నాందేడు, కరీంనగరు, వరంగల్, మెదకు, ఆదిలాబాదు, జగిత్యాల్ సిరిసిల్లా, ఒన్మాగి, హింగోలి, మోమినాబాదు, ఈమొదలగునన్ని చోట్లను ప్రార్థనలు జరుపబడినవి

గోలకొండపత్రిక

విక్రమనామసం।।ర వైశాఖ బ।। ౧౩

సోమవారము

ఆశాంకురము

మే ౨౭వ తేదినాడు బెల్జియం రాజు తనసేనలను జర్మనుసేనలతో యుద్ధము చాలించవలెనని ఆజ్ఞను ఇచ్చినాడు. అందుచే ౩ లక్షల బెల్జియంసేనలు నాటిరాత్రి వేకువజాము నుండి యుద్ధము చాలించినట్లువార్త వచ్చినది. ఈసంగతి నిబ్రాడ్‌కాస్టు సాధనముతో వెల్లడిచేసి, ఫ్రెంచిప్రధాని రీనాడ్స్‌గారు బెల్జియం రాజుగారిచర్యకు చాల విసుగుకొనిరి. బెల్జియం దేశముపై జర్మనీదేశము దండెత్తివచ్చినపుడు తనంతటతానై మిత్రమండలినుండి సైనికసహాయము కోరి పొందిన బెల్జియంరాజు తుదకు తమకు ఎన్నియో కష్టములకోర్చి తోడ్పడిన ఫ్రెంచి, బ్రిటిషు సేనలయెడ కృతజ్ఞతనైనను తెలుపక, మిత్రమండలిసేనలను చాల క్లిష్టస్థితిలో యుద్ధమధ్యమునవదలి, తనసేనలను యుద్ధముచాలింప నాజ్ఞాపించుట యుక్తముగాదనిరి. ఇపుడు బెల్జియంరాజులొంగుటచే సముద్రతీరమున మిత్రమండలిసేనలుపరేవులకై పట్టుదలవహించినవో వాటిలో మూడింటరెండుపాళ్లు జర్మనులకు వదలబడినవి. డన్‌కర్క్‌రేవుకు సులభముగా చేరుటకు జర్మనులకు మార్గమువదలబడినది. దీనివలన జర్మనులు బ్రిటనుపై దాడి సాగించుటకు సౌకర్యమొసగు ఒక రేవుపట్టణము జర్మనులకు బెల్జియంరాజుచే వదలబడినట్లైనది. కనుక రీనాడ్సుగారి ఆగ్రహము నిష్కారణముకాదు.

కాని ఈవ్యవహారమునుగూర్చి ఇంకొకవిధముగకూడ ఆలోచించదగును. బెల్జియం రాజు సాధ్యమైనంతవరకు పోరాడవలెననియే యుద్ధములోదిగెను. దిగినతర్వాత బెల్జియంసేనలు జర్మనులను ప్రతిఘటించుటకు ఎంతోశౌర్యముతో పోరాడెను. కానిజర్మనుల వినాశకరములైన సామగ్రులచే బెల్జియం ప్రజలకు ఉపద్రవము హెచ్చుచు, దేశమేనాశమగుచుండెను. ఈస్థితిలో ప్రజలనాశమును సహించలేక బెల్జియంరాజు, ఆవినాశము తప్పించుటకై లొంగి యుండవచ్చును. మిత్రమండలిని చిక్కులోనిరికించి తప్పుకోవలెనను ఉద్దేశ్యము బెల్జియంరాజునకు ఉండెనని నిదర్శనము కనపడునంతవరకు బెల్జియంరాజు చర్యయెడ కఠిన హృదయముతో ఆగ్రహము తెలుపజాలము. ఈవిషయమున బ్రిటిషు పార్లమెంటు కామన్సుసభలో మే ౨౮వ తేదినాడు బ్రిటిషు ప్రధాని చర్చిల్‌గారు వహించినవైఖరి ఉదారమైనది. బెల్జియంరాజుగారి చర్యను విమర్శించుటకిపుడు సమయముకాదనినారుచెప్పి బెల్జియంసేనల ధైర్యశౌర్యములనుప్రశంసించిరి.

బెల్జియంరాజుచర్యను విమర్శించుటకై ఇపుడు తొందరపడవలసినదిలేదను వైఖరిని సమర్థించుటకు ఇంకొక అంశముగలదు. బెల్జియంప్రభుత్వము బెల్జియంరాజును యుద్ధముచాలించవలదని కోరెను. ఇపుడుకూడ ఆప్రభుత్వము వారు తమకు లభించు సాధనములన్నిటితో మిత్రమండలి సహాయమునసే యుద్ధము సాగించగలమని నిశ్చయించియున్నారు. బెల్జియంరాజుగారిచర్యను ఆప్రభుత్వము సమర్థించుటలేదు. ప్రభుత్వమేకాదు; ఆదేశములో ప్రజలుఎన్నుకొనిన సెనేటు యొక్కయు, చేంబరుయొక్కయు అధ్యక్షులును, అధికారులును పారిసు నగరమందు మే ౨౯వ తేదిసమావేశమై తమప్రభుత్వము మిత్రమండలి ప్రక్కనే చేరిపోట్లాడుటకు ఆమోదించిరి. ఫ్రెంచివారును, బ్రిటిషువారును బెల్జియంలో యుద్ధమునుమానక, డన్‌కర్క్‌రేవు జర్మనులవశము కాకుండుటకై పోరాడుటకే నిశ్చయించుకొని తీవ్రముగాపోరాడుచున్నారు. ఫ్రెంచివారును బ్రిటిషువారును ఎంతనిరుత్సాహపరిస్థితులమధ్యకూడ వికారము పొందరనుదానికి ఇదిగొప్ప నిదర్శనము.

ఇది ఇట్లుండ ఇంతలోగాఒకశుభవార్త వచ్చినది. మే ౨౮వ తేదినాడు ఉత్తరనార్వేలోని నార్వికులో మిత్రమండలి సేనలు బ్రిటిషు యుద్ధనౌకరక్షణతోదిగి ఆక్రమించుకొన్నవి. ఈసంగతిని జర్మనులుకూడఅంగీకరించినారు. దీనితో నార్వేయందలి ఇనుపగనుల అందుబాటు జర్మనీకి తొలగినది. ఇంతలోనే జర్మనీకి అంతయు తల్లక్రిందులైనదనితలచుట అత్యవంచనమేయగును. ఇంకను దక్షిణనార్వే జర్మనులవశమందేయున్నది. నార్విక్ ఇనుపదారికూడ మిత్రమండలివశమైనపుడు జర్మనీకి గొప్ప ఆటంకమేర్పడును. కాని, ఉత్తర నార్వేనుండి బ్రిటిషుసేనలను మరలించుటతో బ్రిటిషువారు నార్వేనుపూర్తిగా మానుకొందురనుభయమును బ్రిటిషువారెట్లు నెమ్మదిగా భగ్నముచేసినారో అదేవిధముగా నార్వేలో జర్మనుల స్థితిని నష్టపూరితమొనర్తురనియు, ఇంతవరకు జర్మనులు సాధించిన అన్యాయార్జనలన్నియు నెలగ్రక్కించగల్గుదురనియు ఏలఆశించరాదు! యుద్ధములోస్థితి ఎట్లుండుననగా, మొదటఒకరికిఒకవిజయము రాగానే దూరముగనుండి చూచువారలు ఇకనేమున్నదిఅని భయములో మొదటివిజయము పొందినవారి వైపు మొగ్గుచుందురు. ఈనమ్మకమును ఎఱిగిన బ్రిటను, ఫ్రాన్సులు అట్లుండ లొంగెడివికావనియు, తుదివిజయమును సాధించువరకు విడువవనియు ఆశాంకురము నార్విక్‌విజయములో ప్రకాశించుచున్నది.

—

బీదరులో నలుగురి అరెస్టు

—

(ప్రజారక్షణ నియమావళిక్రింద)

బీదరులో శివానిసింగు, బాలారాం, విరలెసింగు ... అను నలుగురు, బీదరు ఆర్యసమాజ కార్యదర్శి ... హైదరాబాదు ప్రజారక్షణ నియమావళిక్రింద అరెస్టు చేయబడినట్లు తెలియుచున్నది. వారిని ... విచారణకై ... న్యాయస్థానములో పెట్టబడిరి.

అభియోగ విచారణ మే ౩౦ తేదికి వాయిదా వేయబడినది. నిందితుల పక్షమున శేషగిరిరావుగారు వాదించుచున్నారు

—

హైదరాబాదు రక్షణ నియమావళిలో క్రొత్తగాచేర్చినభాగము

హైదరాబాదు (దక్కన్) తీరు ౨౯

హైదరాబాదు రక్షణ నియమావళిలో ఉపద్రవములచర్యలకు సంబంధించిన ౩౩వ నియమములో ఉపవిభాగములో "సి" అను ఒకచిన్న భాగము చేర్చబడినట్లు ప్రభుత్వప్రకటనవలనవారు తెలుపుచున్నారు. ఆభాగము క్రిందివిధముగనున్నది

ఎవరినిగాని, ఏజనులసాధనిగాని, మంగలిగాని కౌలు, పన్ను, యజమానిపన్ను, లేక ప్రభుత్వమువారికిగాని, మరియేఇతరకారణముగలవారికి గాని ఇవ్వవలసిన అట్టికట్టి మొత్తమును, లేక ఏశాసనముప్రకారముగాని, శాసనముగా చెల్లదగిన ఇతరసంప్రదాయప్రకారముగాని ప్రజలకుచేసిన సేవకై ప్రతిఫలముగా ఇవ్వవలసిన మొత్తమును నిరాకరించుటకు లేదా చెల్లించుటలో ఆలస్యముచేయుటకు ప్రోత్సహించుచో"

—

శ్రీ।। శే।। మహారాజా కిషన్‌ప్రసాదుగారి స్మరణ

హైదరాబాదు (దక్కన్), తీరు ౨౮

నిన్నసాయంకాలము బాగేఆమ్లాలో పురమందిరమందు శ్రీ।।శే।। మహారాజా సర్ కిషన్‌ప్రసాద్ బహదర్ గారి స్మరణార్థము పురపాలక సంఘమువారేర్పరచిన సభ జరిగెను.

కాశీనాథరావు వైద్యాగారు ఉపన్యసించిన తర్వాత నవాబ్ మెహిది నవాజుజంగు బహద్దర్ గారు మహారాజా బహదర్ గారి చరిత్రను రూ౧౦౦౦౦ల ఖర్చుతో వ్రాయించవలెనని ఒక అలోచనగలదనియు, కీర్తిశేషుని బోధలను పుస్తకరూపమున ప్రకటించి బళ్లలో చదివింపజేయవలెననియు, కీర్తిశేషుని జ్ఞాపకముగా పురపాలక సంఘమువారొక కుష్ఠచికిత్సానిలయము స్థాపించుచున్నారనియు చెప్పిరి.

తర్వాత సేట్ ముకుందదాసు నవాబ్ కైరోబాద్‌జంగుబహదర్, నవాబ్ బహదర్ యార్‌జంగుబహదర్, సరోజినిదేవి గారలు కీర్తిశేషుని గుణములనుప్రశంసించుచు ఉపన్యసించిరి

—

హైదరాబాదు హిందూకాన్ఫరెన్సు

ఈకాన్ఫరెన్సు "మే"మాసమున జరుగవలసియుండెను. ప్రభుత్వమునుండి అజ్ఞవచ్చువరకు అగవలసివచ్చెను. కాన "మే"మాసమున దానిని జరుపనలవికాలేదు.

పైకారణమున కాన్ఫరెన్సు జరుగు సమయమందు జరుపబడజాలకుండినను, దానిని ౧౯౪౦ జూలై యొక్క ౨౬-౨౭-౨౮ తేదీలయందు (౧౩౫౦-౨౧-౨౨ హరేవర్, లేక ఆషాఢబహుళ సప్తమి, అష్టమి, నవమి శుక్రవారము, శనివారము,ఆదివారము) జరుపనిశ్చయించియున్నాము.

హిందువులందరు "హిందూ" నామముతో గుమిగూడుటకు యిదియే ప్రథమసారి.

హిందువుల అభ్యుదయమునకై ఆలోచించుటకు హిందువులందరు ఒకచోట కూడుటకుకూడ యిదియే ప్రథమసమయము.

హిందువుల ఆర్థిక, రాజకీయ, ధార్మిక విద్యావిషయమైన, భాషవిషయమైన, సమస్యలగురించి ఆలోచించి వారిఅభ్యుదయమునకై సాధనములను పరికించుటకు యిందు ఎల్లరు కూడుట అవశ్యకము. కార్యకర్తలు హిందూపరిజలు, ప్రత్యేకముగా పూర్వ్యదృష్ఠమైనేటినుండియే ... ఆలోచించవలెను

మనప్రస్తుతమున్నట్టి సంస్థలయే నిర్వహింపగలదు ... ద్వారా పైశక్తినివృద్ధిపరచుటకు ... విచారించుట హిందువులందరుఒక్కచోటగుమిగూడుటఆవశ్యకము

ఆహ్వానసంఘసభ్యత్వమునకు రు ౫-౦-౦యు ప్రతినిధిత్వమునకు రు ౧-౦-౦ రావలెను ...

కాన్ఫరెన్సుకు ... రూ. ౧౦ వేల ... వ్యయమగును ... ప్రజలందరు ఈకార్యము తమకార్యముగా ఎన్నుకొని దానినిజయప్రదముగా సాగించుటయందు మాతో తోడ్పడవలెనని మాప్రార్థన

మండలియొక్క ప్రమాణపత్రములుగల కార్యకర్తలు సంస్థాన సర్వజిల్లాలపర్యటన చేసెదరు. తాలూకాలను ... సర్వ ... సహాయ్యమొసగి ౧౦ వేల ద్వారా ... చేయగలరు

ఈధర్మకార్యమునందు, జాతికార్యమునందు తోడ్పడుట ప్రతిహిందువులకర్తవ్యము

మండలియొక్కశాఖలు తెరువవలసియున్నది వాటిని ౧౫వ జూలై లోపల స్థాపించి మాకు తెలిపిన అట్టి ... ప్రతినిధులను కాకలే పంపగలరు.

—

యుద్ధకాలపుకఠినచర్యలు

కలకత్తా, మే ౩౦

కార్మికపక్షానికి చెందిన వంగరాష్ట్ర శాసనసభాసభ్యుడు బంకించంద్రముఖర్జిని మే ౨౯వ తేది రాత్రి అరెస్టుచేసిరి.

అహమ్మదాబాదు బడిపోటుకేసులో జైలునుండివచ్చిన షేర్‌జంగ్‌ను ౨౯వ తేది దేశరక్షణ నియమాలక్రింద అరెస్టుచేశారు.

వంగరాష్ట్రం కార్మికపక్షపు ఉపాధ్యక్షుడు హాఫీజ్ జలాలుద్దీనుకు బీహారు ప్రభుత్వంవారొక నోటీసుయిచ్చిరి. ఈచర్య దేశరక్షణనియమాల క్రింద జరిగినది. హాఫీజ్ జలాలుద్దీన్ ఛోటానాగపూరు విడిచిపెట్టి వెళ్ళిపోవాలని ఉత్తర్యులోనున్నది

ఇంతకుముందు వంగరాష్ట్రముప్రభుత్వమువారు జలాలుద్దీనుపై ఒకనోటీసుజారిచేసి, వంగరాష్ట్రంలోని ౨౪ పరగణాలజిల్లాలనుండి ఇతనిని బహిష్కరించియుండిరి.

వంగరాష్ట్రంలో ఇదివరకు రాజకీయఖైదీగా ఉండి విడుదలైన అవనీకాంతచక్రవర్తి ప్రస్తుతం అలహాబాదులోయున్నాడు ఇతనిపై ఒకనోటీసు జారిచేసిరి. జూను ౧వతేదినుండి యితడువంగరాష్ట్రంలోపలనే ఉండాలిగాని యింకే యితర రాష్ట్రానికి వెళ్లరాదనునిషేధపు ఉత్తర్వు యిది.

అఖిలభారతకాంగ్రెసు సంఘములో ఒకవంగీయసభ్యుడు, ప్రముఖకార్మిక నాయకుడు అయిన సోమనాథ లాహిరీని మార్చినెలలోకలకత్తానుండియు, పరిసరప్రదేశాలనుండియు అవతలికి పొమ్మని ఉత్తర్వుచేసిరి. ఇప్పుడు యితనిపై ఇంకొక ఉత్తర్వుజారిచేసిరి. ఇది యితడు వెంటనే నదియాజిల్లానుండి వెళ్లిపోవాలెనట.

కె. శ్రీనివాస గోకులదాసుశాస్త్రిని, మీరట్ సమీపంలోవున్న హాపూర్‌లో అరెస్టుచేసినారు.

మీర్జాపూరుజిల్లా ఫార్వర్డుబ్లాకు కార్యదర్శి కులదాప్రసాదును అరెస్టుచేసిరి. గాని తర్వాత జమానతుమీద విడుదలచేసిరి.

ఎహిరంగిపైనస్థలంలో ఒకగోడమీద యుద్ధవిరుద్ధ ప్రకటనఫలకం ఒకటిఅంటించినందుకని నేమ క్షేత్రనాథ భట్టా, చార్యాకు కాశీనగర మేజిస్ట్రేటు ౨ సంవత్సరాల ఖైదుశిక్ష విధించిరి.

అలహాబాదులో మే ౨౯వ తేదినాడు అలహాబాదు ఫార్వర్డుబ్లాకు కార్యదర్శియు, అలహాబాదు పురపాలక సంఘముయొక్క ఆరోగ్య సంఘపు అధ్యక్షుడును అయిన పద్మకాంత మాలవ్యాగారిని కేదారనాథ మాలవ్యా గారిని దేశరక్షణ చట్టముక్రింద అరెస్టుచేసిరి వారియిళ్లను సోదాచేసిరి.

లక్నో కార్మికనాయకుడు షఫీక అహమదుగారిని పోలీసువారు మే౨౯వతేది అరెస్టు చేసిరి. బాబూగంజిలోవున్న అతనియింటిని సోదాచేసిరి. అతనిని లక్నోజిల్లా జెయిలులో వుంచిరి.

పర్వెంట్సుఆఫ్ ఇండియా సంఘ సభ్యుడు దినకరదేశాయిగారిని ఉత్తర కన్నడములో అంకోలాలో అరెస్టుచేసిరి. బొంబాయిలో నుంచిరి ఇతడు బొంబాయిలో కార్మికరైతు కార్మిక సంఘాల నాయకుడు.

—

వ్యక్తుల ఆస్తిని వశపరచుకొనవచ్చు

సిమ్లా, మే ౩౦

ఇంగ్లండులో ఇటీవల దేశరక్షణావసర చట్టమును చేసినప్పటినుండి, వ్యక్తుల ఆస్తులను యుద్ధకారణముకొరకు వినియోగించుట, జప్తుచేయుట ఇండియాలో జరుగునని ప్రజలు ప్రభుత్వ సెక్యూరిటీలను అమ్మివేయుట, బ్యాంకులలో నిలువయున్న డబ్బును ఇంటికితెచ్చుకొనుట, తమ ... డబ్బుగా మార్చుట, ఈమొదలైన పనులను వేరిరపాటుతో ఉపక్రమించుచున్నారు. ఈచర్యలు వారికి నష్టదాయకమైనవు వెనుదీయుటలేదు. వ్యక్తులఆస్తిని డబ్బును స్వాధీనపరచు చట్టమొనరించు ఉద్దేశ్యము ఇండియాప్రభుత్వమువారికి కొంతమాత్రములేదు ఆట్టిభయములు నిరాధారములు. ఆస్తిప్రకారములు అనవసరాతురములు.

—

క్రొత్తనిర్మాణశాఖ మంత్రి పదవీ స్వీకారము

హైదరాబాదు(దక్కన్), తీరు ౨౯

క్రొత్తగా నిర్మాణశాఖమంత్రిగా నియుక్తులైన రాజాధర్మకరణ బహదర్ గారు నేడు ౧౦౪ గంటలకు తమ అధికారమును స్వీకరించిరి.

—

సుందరభవన్, గౌలిగూడ, హైదరాబాదు (దక్షిణ) ౧౨-౫-౪౦.	అంబాదాస్‌రావ్, అడ్వకేట్, సంస్థాన హిందూ ప్రజామండలి (అధ్యక్షుడు)

హైదరాబాదు బజారు ధరలు

తేది ౨౪-౫-౪౯ ఫ.

పల్లా ౧కి ౧౨౦ సేర్లుహూకము,

ధరలన్నీ హాలీవే.

బియ్యము	పల్లా ౧కి ధర రూ	అ	పై
కిచిడీసాంబర్లు	౨౧	నుంచి	
	౨౨	౦	వరకు
సంబర్లు	౨౧	౮	౦
ఢిల్లీభోగాలు	౧౯	౦	౦
రాంసాగర్లు	౧౩	౧౨	౦
నానక్రాం	౨౧	౦	౦
ఆర్కాటి	౧౯	౪	౦
కోనామణి	౧౩	౧౨	౦
బుడుములు	౧౩	౦	౦
దేశావరి	౧౩	౪	౦
గోధుమలు			
బన్సీ	౧౮	౮	౦
లష్కరీ	౧౩	౪	౦
పోటియా	౧౬	౧౨	౦
ఎర్రగోధుమలు	౧౪	౧౨	౦
జొన్నలు			
తెల్లజొన్నలు	౧౦	౮	౦
పచ్చజొన్నలు	౯	౮	౦
మడికట్టుజొన్నలు	౯	౦	౦
సెనగలు	౧౩	౧౪	౦
కందులు	౧౦-౮-౦ నుంచి		
	౧౨-౧౨-౦ వరకు		
మినుములు	౧౬	౧౨	౦
అంకలు	౧౨	౧౦	౦
సజ్జలు	౧౦	౮	౦
కుసుములు	౮	౪	౦
పప్పు			
సెనగపప్పు	౧౩	౧౨	౦
కంది ,,	౧౬	౮	౦
సిరిసెనగ ,,	౨౩	౦	౦
లంక ,,	౧౫	౦	౦
మినుప ,,	౨౪	౮	౦
పెసర ,,	౨౨ మొదలు		
	౨౪ వరకు		
బెల్లము	౧౩	౧౨	౦
ఉప్పు	౧౩	౦	౦
ఉల్లిగడ్డ	౩	౦	౦
మిరపపొడుగు	౨౫ నుంచి ౩౦ వరకు		
చక్కెర మణుగు (౪౦ సే)			
జావా ,, ,,	౧౫	౧౦	౦
బొంబాయి ,, ,,	౧౫	౩	౦
మద్రాసు ,, ,,	౧౫	౪	౦
నిజామాబాదు,, ,,	౧౫	౪	౦
ఎర్రచక్కెర ,,(౧౨సే)	౩	౮	౦
దర్గాచక్కెర ,,(౪౦ సే)	౧౬	౮	౦
ఎల్లిగడ్డ ,౧౨సే	౨	౧౦	౦
అల్లం ,, ,,	౨	౧౨	౦
మణుగు ౧౨ సే			
కొబ్బెరనూనె	౪	౧౨	౦
కుసుమనూనె ,,	౩	౧౪	౦
నువ్వులనూనె ,,	౩	౧౨	౦
వేరుసెనగనూనె ,,	౩	౮	౦
పుంటినూనె ,,			
కిరోసీన్ (గ్యాస్),, డబ్బా ౧కి			
తెల్లది ,,	౪	౩	౦
పచ్చది ,,	౩	౯	౦
నెయ్యి మణుగు ౪౦ సే			
బిరడనెయ్యి ,, ,,	౪౫	౦	౦
తెలంగానా ,, ,,	౪౦	౦	౦
వనస్పతి డబ్బా ౧కి	౧౧	౨	౦
బంగారు తు ౧కి	౫౪	౪	౦
వెండి ౧౦౦ తు	౭౨	౮	౦
తు ౧కి	౦	౧౦	౯
సవరన్ ౧కి కల్దారు రూ	౨౮	౪	౦
మారకం			
హాలీకి కల్దార్లు	౧౬	౧౧	౦
కల్దారుకు హాలీలు	౧౬	౯	౦
అముదాలు బస్తా	౧౩	౦	౦
వేరుసెనగ			
బుడ్డలు మణుగు	౧౨	౮	౦
పప్పు పల్లా౧కి	౧౩	౦	౦

గమనిక: —

౧. ధరలు పైనంతవరకు సరియైనవిగా తెలుపుచుందుము. అయినను ఏమైనపొరపాట్లుండిన దానికి పత్రికవారుబాధ్యులుకాజాలరు.

౨. నగరాలలో జిల్లాలలో వ్యాపారపు పేటలలోని గొప్పవర్తకులు తమసరుకులధరల ప్రకటనలు మాపత్రికలో వేసికొనిన వారి వ్యాపారానికి మంచి ప్రచారము కలుగును.

మున్నూరుకాపు నవయువకమండలి హైద్రాబాదు

కార్యనిర్వాహకసభ

హైదరాబాదు(దక్కన్) తీరు ౨౮

ఈసభ నిన్న సాయంకాలము ఈసామియాబజారులో శ్రీయుత నీలకంఠం నరసింహులుగారి భవనమునందు సమావేశమైనది. శ్రీయుతులు వల్లె గొండ నరసింహారావు సింగం శెట్టి వెంకటస్వామి జి, వెంటయ్య, బొజ్జం నరసింహులుగార్ల ప్రత్యేకాహ్వానములపైన విచ్చేసినవారలలో ముఖ్యులు అఖిలభారత మున్నూరుకాపు కాన్ఫరెన్సు తీర్మానమునను సరించి హైద్రాబాదు సికింద్రాబాదులలోని మన జాతీయ బాలబాలికలతో విద్యావ్యాప్తిని కలుగజేయుటకు ఒక సంవత్సరపు ప్రణాళిక సిద్ధముచేయుటకు ఉపసంఘము నియమింపబడినది. ఒకనెలలో మహాసభ సమావేశపరచి క్రొత్తఎన్నికలు జరుపవలెననియు తీర్మానింపబడినది.

మున్నూరుకాపు విద్యానిధి

ఈసంఘపుప్రణాళికను ఆచరణలోనుంచుటకు ధనము అత్యవసరము కావున విద్యాభిమానులైన సలసోదరులెల్లరు సాధ్యమైనంత ధనసహాయము చేసి తోడ్పడ ప్రార్థితులు.

ఇట్లు, విధేయుడు
ఎల్లం సత్యనారాయణ
అధ్యక్షుడు

చాదరుఘాటులో మున్నూరుకాపుసంఘ స్థాపనము

హైద్రాబాదు, తీరు ౨౨

నేడుసాయంత్రము పర్వతాల యోంకయ్యగారి అధిపత్యమున ఒకసభ సమావేశము జరుపబడి మున్నూరుకాపుసంఘము ఏర్పాటు చేయబడినది. అధ్యక్షులు పర్వతాలయోంకయ్యగారు, ఉపాధ్యక్షులు పులుపబాలయ్యగారు, దొగ్గల నారాయణ, నాయినిదేవయ్యగార్లు సంయుక్తకార్యదర్శులు, సభ్యులు పులుపువెంకయ్య, కముసెట్టి వేంకటరామయ్య జల్లికిష్టయ్య, పర్వతాలనారాయణ, చిట్టిశంకరయ్యగార్లు ఇంకా ౧౫గురు సభ్యులు ఏర్పడిరి. విక్రమ సం॥ చైత్ర శు ౧౦ లనాడు శ్రీ రంగయ్యగారిగృహమునజరిగినసభ ఈసభవారు నిరసించుచు ఒకతీర్మానము గావించిరి.

ప్రధానమంత్రిగారికి సికింద్రాబాదు ఆర్యసమాజమువారి విజ్ఞప్తి

సికింద్రాబాదు, మే ౨౭

ఇటీవలజరగిన సికింద్రాబాదు ఆర్యసమాజవార్షికోత్సవసందర్భమున ప్రవేశపెట్టబడిన తీర్మానములలో నొకదాని ననుసరించి, బాల్యవివాహ నిషేధమును గూర్చిన శాసనము అమలులోనుంచవలయుననియు, బాల్యవివాహము వలన చాల కష్టములు అపాదించుచున్నవనియు నొక దరఖాస్తును ఆర్యసమాజము వారు ప్రధానమంత్రిగారి కంపుకొనిరి.

సికింద్రాబాదు ఆయుర్వేద ధర్మవైద్యశాల

౧౯౩౯ డిసెంబరు ౩౧తో అంతమగు సంవత్సరపు నివేదిక

సికింద్రాబాదు ఆయుర్వేద ధర్మవైద్యశాల యొక్క ౧౯౩౯ డిసెంబరు ౩౧వ తేదితో అంతమగు సంవత్సరపు నివేదిక మాకు చేరినది.

ఈ నివేదన వత్సరమందు మొత్తము ఆదాయము రూ ౬౧౫-౬-౦లు యిందులో రూ ౨—౯—౦లు బ్యాంకులో పెట్టుకొనియున్న మొత్తములపై వడ్డీ. తక్కినదంతయు ఏదోయొక రూపముగ ప్రజలనుండి వచ్చినచందాలు. ఖర్చుపోను రూ ౪౩-౪-వలు మిగిలినవి. ఔషధములకై రూ౫౦౪-౩-౫లు ఖర్చు అయినది. ఇంటి యద్దెక్రింద రూ ౧౨౪లు ఖర్చు అయినది. ఔషధములకుగాను రూ ౧౩౫-౩-౯లు బాకీఅయినను, దీనికి పోటీగా బ్యాంకులో రూ ౯౭-౯-౦ల విలువయు, వైద్యశాలలో రూ౨౧-౭-౦ల విలువగల ఔషధముల నిలువయు గలదు. మొత్తముమీద ఆర్థికస్థితి మితవ్యయమును, జాగ్రతను ప్రకటించుచున్నది.

ఇక చికిత్సపొందినవారిసంఖ్య ౩౫౫౧౭ గత సంవత్సరమన్నను ౨౫౧౯ మాత్రమే. ఈ చికిత్సపొందినవారలలో ౭౮౦౨ మంది క్రొత్తవారు, ౨౭౭౧౫ మంది ప్రాతవారును అయియున్నారు. సగటున తల ౧౭కి రోజుకు నాలుగు పైసలకు కొంచెము తక్కువగా నుండెను.

సదరు కార్యదర్శులు ఈ వైద్యశాలకు ప్రభుత్వమునుండి సహాయము సంపాదించుటకు మరల యత్నించినను ఫలము లేకపోయెను. ఇంకను యత్నించెదమనియు, ఈలోగా వైద్యశాల భవన నిర్మాణ వ్యయానికై ప్రజలు తోడ్పడవలసినదనియు, విన్నవించినారు.

గొల్లకిటికి ఆంధ్రబాలికా పాఠశాల

హైదరాబాదు(దక్కన్) తీరు ౨౭

పైపాఠశాల విద్యార్థుల యొక్క పోషకులు తమ పుత్రికలయొక్క వివాహసందర్భములో క్రింద ఉదహరించినప్రకారము పాఠశాలకు దానమొసగి స్త్రీవిద్యాభివృద్ధికెంతయో తోడ్పడినవారైరి. కావున వారికి పాఠశాలపక్షమునుండి కృతజ్ఞతలు చెల్లించుచున్నాను

రు౫-మ రా శ్రీ అక్కిరెడ్డివారు బాల్ రెడ్డిగారు (గల్బవీధి) రు౨- శ్రీ గడ్డికిష్టమ్మగారు (గొల్లకిడికి)

ఇట్లు
జి. మాదరయ్య
గౌరవ కార్యదర్శి

శ్రీ ఆంజనేయ సంస్కృతాంధ్ర పాఠశాల

శ్రీ రాజాబహద్దరు వెంకట్రామారెడ్డి ఓ. బి. ఇ. గారి సన్మానపత్రము

హైదరాబాదు(దక్కన్) తీరు ౨౨

శ్రీ రాజాబహదర్ వేంకటరామారెడ్డి గారు మదరాసులో అపరేషను చేయించుకున్న కాలమున పైపాఠశాలలవిద్యార్థులు, విద్యార్థినులు శ్రీవారికి అయురారోగ్యములు గలుగులాగున దైవప్రార్థనము నిత్యముగావించుచుండిరి.

౭-౨౩-౫-౧౯౪౦ గురువారం సాయంత్రం ౫-౩౦గంటలకు శ్రీరెడ్డిగారు సదరు పాఠశాలల నిరీక్షణార్థమరుదెంచిరి. అసమయమునపాఠశాలల బాలికలు శ్రీవారిపై పుష్పవర్షము గురిపించి మంగళగీతములతో స్వాగతమిచ్చిరి.

ప్రాతవిద్యార్థినియగు పద్మావతియను బాలిక శ్రీవారికి సన్మానపత్రమును చదివి సమర్పించెను. శ్రీరెడ్డిగారు పాఠశాలల అభివృద్ధిని, ఉపాధ్యాయుల, యుపాధ్యాయినుల శ్రద్ధను, బోధనాపద్ధతిని విద్యార్థులసంఖ్యనుచూచి సంతోషించిరి ఈపాఠశాలలకు తగిన వ్యవస్థలేకున్నను నిరంతరమభివృద్ధిగాంచుటకు కార్యదర్శి యంనర్సింహయ్యగారిపట్టుదలయు శ్రద్ధయు కారణమనిరి. అయ్యంగారు స్వార్థత్యాగముతో ఈపాఠశాలను నడుపుచున్నారనియు, ఈబజారు ప్రముఖులు తగ సహాయముచేయవలయు ననియు తాముగూడ స్వహస్త,సరహస్తములతో ద్రవ్యసహాయము చేసెదమనియు సంతోషముతో సెలవిచ్చిరి—

అసమయమున పాఠశాలలలో ౬౦మంది బాలికలు ౭౫బాలురు నలుగురుపాధ్యాయులు నలుగురుపాధ్యాయినులు గలరు. పాఠశాలలోని వ్యాయామపుస్తతిక రెడ్డిగారుసంతోషించిరి, ఇక మీదరెడ్డిగారిఆదరణ పర్యవేక్షణలక్రింద పాఠశాలలు మిక్కిలివృద్ధినొందగలవని మా నమ్మకము.

శ్రీయుత రామచంద్రయ్యగారు ఈపాఠశాలకు తగుఆర్థికసహాయముచేయుచు సలహాలిచ్చుచున్నందుకు వారికి మా కృతజ్ఞతావందనములు.

యల్కట్రికు దీపములను మా ఉత్సవమునకుచితముగానిచ్చు నానగిరివెంకన్న బ్రదర్సుకు మానమస్కృతులు. సాయంత్రం ౭-౩౦వరకువుండి కనుశ్రద్ధతో మాకష్టనిష్ఠురములవిని మాపాఠశాలలచూచిలకించిన శ్రీరెడ్డిగారికి మాఅనవరత నమస్కారములు, అసమయమున ౫౦౦మంది ఇతర పెద్దమనుష్యులువచ్చి మాకార్యక్రమముగాంచి సంతోషించిరి. వారికి మా పాఠశాలతరపున వినయపూర్వక వందనము లర్పించుచున్నారము.

ఇట్లు
యం. నర్సింహయ్యంగారు

క్రొత్త నిర్మాణశాఖ మంత్రి రాజా ధర్మకరణ్ బహద్దరుగారు

వారివంశ పురాతన చరిత్ర

ము.ము.వ. నిజాంప్రభుత్వ నిర్మాణశాఖ మంత్రిగానియుక్తులైన రాజా ధర్మకరణ్ బహద్దరుగారు మన రాష్ట్రమున సుప్రసిద్ధమైన యొక గొప్పవంశమునకు జెందినవారు. ఇంతకుపూర్వవంశము మొక్క- అష్టశాఖ వోరంగజేబు చక్రవర్తి గారి కాలములోనుండిన రాజారఘునాథ్ గారితో సంబంధమైనదిగానున్నది. పూర్వమీవంశపు మూలపురుషుడుగానున్న రాజా సాగరమల్ మొగలురాజ్యమునకు ప్రధానమంత్రిగానుండిన మొదటి అసఫుజాగారి పోషణములోనే పెరిగిపెద్దవారైరి. తల్లిదండ్రులులేనందున సాగరమల్లును మొదటి ఆసఫుజాగారు తనపిల్లవానివలెనే భావించి ప్రేమించుచుండెను. మొదటి ఆసఫుజాగారు దక్కన్ దేశమునకువచ్చినప్పుడు సాగరమల్లును గూడ తనవెంటతీసుకొనివచ్చెను. ఆంధ్రాలన వీరవంశపుచిరుదు నామములో పాటు [illegible] రుదునుగూడవారు కొనుచున్నారు. [illegible] సాగరమల్ గారు మంచియోగ్యులైనపిమ్మట దివాని శాఖలో మీర్ మున్షి పదవిపై మొదటిఆసఫుజాగారి వలన నియోగింపబడిరి. పిమ్మట యిదే శాఖలో రాజాసాగరమల్ గారు ప్రధానస్థానము నాక్రమింపగలిగిరి. వీరిచేతిక్రింద 200 ముత్సద్దీలు పనిచేయుచుండిరి.

సాగరమల్ గారు స్వర్గస్థులైనపిమ్మట వీరికుమారులైన ఆక్బర్ ... సాహెబ్ ... [illegible] గారివలన మొదటిపదవిని అలంకరించిరి. వీరుచాలవిశ్వాసముతో, ప్రభుభక్తితో తనవిధులను నెరవేర్చుచుండిరి. ఈ కారణమున ధర్మవంతుబహద్దరు అనుబిరుదును వెలగలయాభరణములనుబడయగలిగిరి. వీరు [illegible] ందినపిదప వీరిస్థానమున వీరికుమారులగు రాజా కిషన్ గారు ఉద్యోగముచేయుచుండిరి.

నవ్వాబుసికిందర్ జా అసఫ్ జాగారి కాలములో రాజాకుషాల్ చందుగారు వీరియుద్యోగమున కొంతవరకుపనిచేసిరి. ఇదిగాక వీరు వజీరుల్ మహాముపదవిని చక్కగానిర్వహించిరి. ఈ ఫలితముగనుగాను అయిదువేల్ల యూసర [illegible] బహుమతి బడయగలిగిరి. వీరు చనిపోయిన పిమ్మట రాజా ఆగర్ చందుగారు తనతండ్రిస్థానమును బడయగలిగిరి. వీరుగూడ ప్రశంసనీయ విశ్వాసముతో నెరవేర్చుచుండినందున సికిందర్ జా బ॥ గారు ఒక జాగీరు, జెండా [illegible] నగారా గౌరవపురస్సరముగా యనుగ్రహించిరి.

వీరిస్థానమునవీరిపుత్రులు రాజారాముప్రసాదు లాల్ బ॥గారు నియమింపబడిరి, న॥నాసరుద్దౌలా బహద్దరుగారి కాలములో నాసరుద్దౌలాగారువీరికి పేష్కారమదారుల్ మహామిపదవులు దయచేసిరి. వీరుమరణించినపిమ్మట మాలూనాను యింద్రజిత్ బ॥గారికి యిచ్చివేసిరి. వీరుఫార్సి సంస్కృత భాషలలో మంచిపండితులు ఇంగ్లీషు విద్యగూడ మొదటిసాలార్జంగుగారితో పాటు నేర్చుకొనిరి.

వీరికినలుగురుకుమారులుండిరి, (౧) రాజా శివరాజాధర్మవంతుబ॥గారు. (౨) రాజాధర్మకరణ్ బహద్దరుగారు, (౩) రాజా మురళీధర్ [illegible] బ॥ గారు. (౪) రాజాలోచన్ చందుబ॥గారు విద్యలో ఆక్స్ఫర్ రాజాశివరాజు బ॥ గారు తమతండ్రిపదవి నలంకరింపగలిగిరి. వీరు [illegible] సంవత్సరములో మరణించిరి వీరునిస్సంతానులు. వీరితమ్ములగు రాజామురళీమనోహర్ ఆసఫ్ నవాబునవాజ్ గారికి రాజానంద్ కిరణ్ రాజాధర్మకరణ్, రాజామహారాజ్ కిరణ్ అనుముగ్గురుకుమారులుగలరు. రాజాధర్మకరణ్ గారే ప్రస్తుతము నిర్మాణశాఖ మంత్రిగా నియుక్తులైనారు.

రాజాధర్మకరణ్ బహద్దరు గారు గొప్పవిద్యాధికులు. వీరు [illegible] లో జన్మించిరి. వీరు ప్రాథమిక విద్య తమతండ్రిదగ్గర ఉర్దూ, ఫార్సీ, ఇంగ్లీషు [illegible] హైస్కూలులో ప్రవేశించిరి. [illegible] పూర్తియైనపిమ్మట హైదరాబాదు సివిల్ సర్వీసులో ఉద్యోగియైరి.

[illegible] తాలూకాలో [illegible] మంచిపేరు సంపాదించిరి. [illegible] సుబ్బా తాలూకుదారుగాను, [illegible] మన్యంతో [illegible]

నర్ఖారీ మహారాజుగారి రాజ్యత్యాగము

నైస్రాయి అనుమతి

ఝాన్సీ, మే ౨౮

అనారోగ్యకారణములకొరకు సంస్థాన పరిపాలన వదలుకొని, సంస్థానమును [illegible] నుంచుటకు చర్ఖారిమహారాజు గారు వైస్రాయిదగ్గర అనుమతి పొంది నిశ్చయించుకొనినట్లు సంస్థానపు గజెటు తెలుపుచున్నది క్రొత్త ప్రభుత్వముతో ప్రజలు సహకారమొనరింతురనుఆశను మహారాజుగారు గజెటుమూలకముగా వెల్లడించినారు.

చర్ఖారిస్థానము మధ్య యిండియా సంస్థానములలో ఒకటి. ఎంతకాలము రాజ్యభారమువదలుకొందురో ఆకాలపరిమితి గజెటులో తెలుపబడలేదు. "అనిర్ణీతమగు కాలపరిమితి" అని ప్రకటనలోనున్నది.

—

౨౨౨గ్రామాలున్నవి, పదియేండ్లనుండు గాదాపు దీనిఆదాయము ౩౭౧౪ ౨౯ లుండెను.

—

మా సినిమా పేజీ

నాగరిక వివాహము

సాగర్ ఫిలిం కంపెనీవారు నూతనముగ తయారుచేసిన సముజ్వల సాంఘిక చిత్రము "నాగరిక వివాహము" మిస్. ప్రభా... ప్రేమ, హరీష్ యీచిత్రములో ప్రధానభూమికలు నిర్వహించినారు.

విపాహములోని పరమార్థమును సామాన్యమానవునికి గ్రహింపజేస్తున్న మార్గదర్శియైయున్నది. సంఘము, మతము, సంప్రదాయము, రాజకీయ ... జ్ఞానము యీ... నిర్వచనం సభపడానికి ... అత్యంత కృషి చేస్తున్నవి. ... జనితమైన వైవస్యసమస్య నేటి భారతదేశం స్కారము కొనగోరుతూన్నది. ప్రాంతకొత్తల సంయోగకాలంలో, నాగరికతపేచ్ఛ్రుఘటంగా ప్రచారం సాగిస్తూ సంఘాన్ని, నీతిని, స్త్రీపురుష సంబంధాన్ని మార్చవలెనని ప్రయత్నించే యీ రోజుల్లో విజ్ఞానదృష్టికి సముచితమైనది, నైతిక మార్గములకు విరుద్ధముకానిది యగువివాహం అదర్శప్రాయకంగా అధికతర ప్రజ్ఞాపూరిత సన్నివేశములతో యీచిత్రము ప్రోత్సాహపరుస్తూన్నది. భావిభారత భాగ్యోదయాన్ని కాంక్షించే ప్రతి ...భారతీయుడును గాంచి తనియవలసినదీని చిత్రము,

నాగ్గరిక వివాహము

ప్రథమమున హైదరాబాదు నగరములోని ప్రేక్షకులకు కళారాధకులకు ప్రదర్శించే భాగ్యము రాజమహల్ (పూర్వపు వెస్టెండు) నకు కలిగియున్నది అశుభ ప్రారంభమునకు వేచియుండుడు!

★

మనవి

చండిక సమీక్ష

వచ్చేవారం వస్తుంది.

న్యూథియేటర్స్ జిందగి

జీవితం అంటే ఏమిటి? అనే న్యూథియేటర్సు వారి జిందగీ అనేచిత్రం సహాయసినిమాలో యీ నెల రావలేదీనుండి ప్రదర్శింపబడుతుంది. ...

జమున

...త్రములో దేవదాస్ ఖ్యాతిగాంచిన సైగల్ జమున నటించిరి.

* * *

హిమాన్శురాయి, బొంబాయిటాకీస్ డైరెక్టరు క్రింద టిపాల రాకరేపెన కష్టస్థులైనారు,

ఉస్మానియా మెకానికల్ యంజినీరింగుడిగ్రీ

హైద్రాబాదు (దక్కను) ... ఉస్మానియా విశ్వవిద్యాలయపు కౌన్సిలువారు ఆమోదించినప్రకారము ఉస్మానియా యంజనీరింగు కళాశాలలో ...సంవత్సరము నుండి "బాచిలర్ ఆఫ్ యింజనీరింగు మెకానికల్ డిగ్రీ"కి సంబంధించిన విద్య నేర్పబడునని ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నారు.

— —

దివంగత డాక్టర్ నండూరు శివరావు

★ తుమ్మలపల్లి సీతారామారావు

సిద్ధహస్తుడు – శివరావు పన్నెండేళ్లకిన వైద్యుడు, సరసకవి – వ్యసనరహితుడు, ఈ అక్షరములు వ్రాయునాతనికి అత్యంత సన్నిహితుడు. కేవల బాంధవ్యంగాదు – ఒక అసమానమైన చెలిమి పెంపు యీయిద్దరిని జతకూర్చినది. లక్ష్మి ప్రసన్నం పొందిన రోజులలో అతనిని జూచు భాగ్యం యితనికి కలుగలేదు. కాలానుగుణ్యమైన మార్పులను అనుసరించి స్వజనులు, ... దూరంగా తొలగే దినాలలో వ్యసన హృదయంలోని స్నిగ్ధభావాలు, ఔదార్యచ్ఛాయలు విస్తరించినవి.

ఈనెల 15, 16 తేదీలలో బెజవాడ వెళ్లినపుడు, వారిని కలుసుకొని రెండురోజులు అక్కడ గడిపినాను. సుఖముగా తిరగడం, చూచాను. ఈ విషాదవార్త వినుసరికి, ఆదేనేను వారిని కడసారి చూడడమైనది,

విశ్వసించలేని ఒక దుస్స్వప్నం వలె ఆకుఖవాసముత్యులలో ఉక్కిరిబిక్కిరి అవుతూన్న వారిజీవిత ఘట్టాలు ... మరిగి పోలేను.

వైద్య వృత్తి

శ్రీ శివరావుగారిది గుడివాడ సమీపంలోని అరుగోలను. కలకత్తాలో ఎల్. ఎమ్. ఎస్. అండ్ ... డిప్లొమాను పొంది గుడివాడలో వైద్యవృత్తి ప్రారంభించినారు, వీరి హస్తమహత్వము – ... పెరుగను. వైద్యవృత్తికి అవసరమైన ఓర్పు, దయ, సౌజన్యము వీరిలో విశేషముగా నున్నవి. సిద్ధహస్తుడగు వైద్యుడుగా ... సకలకళా ... అని వీరిని ఆంధ్రదేశంలో ప్రశంసించినారు ... నిష్కల్మష హృదయుడు. స్నేహితమునకు ప్రాణమిచ్చే ...

"... సంపన్నదేశము" ... అనేక సత్కార్యములు చేసినారు. కలిమి కలిగినది. మానసికౌన్నత్యమునకు ... విననాలేదు.

కవి కృతులు

స్వర్ణ..., శ్రీ ...శాస్త్రిగారి పోత్సాహముతో ఆంధ్రగ్రంథ రత్నాకర గ్రంథమాలను స్థాపించి, హిందీ, వంగ భాషలలోని ఉత్తమ గ్రంథరాజములను రచించి మాతృభాషకు అమూల్యాభరణములు సమర్పించినారు.

అమరకావ్యము, ... కావ్యములను తెనిగించినారు. అత్యుత్తమ ... కావ్యము – చంద్రహాసను రచించినారు. ... ద్విజేంద్రుని నాటకమును అనుసరించి తెలుగులోకానికి చంద్రగుప్తను ప్రసాదించి బ్రాహ్మణభక్తి, స్వాతంత్ర్యదీక్షను, ... చేసినారు.

ఆస్మదాదులు, గుంటూరులో స్థాపించిన "సాహిత్యమండలి" లో సభ్యులుగానేకి అనేక పద్యాలను, గ్రంథాంశములను పత్రికలకు ప్రసాదించినారు ... మీరా బాయి వ్రాసినారు.

ఆంధ్రదేశ సినిమాకళా ప్రపంచమునకు యిటీవలనే "చండిక" ను రచించి తమ స్వాతంత్ర్యేచ్ఛను ప్రత్యక్షరములోను ప్రతిధ్వనింపజేసి– తెలుగుచిత్రములకొక నూతన శకస్థాపకులైనారు. సముజ్వల ఉత్తేజములో సర్వతోముఖ వికాసము గాంచిన "చండిక" ఆంధ్రదేశమండలి ప్రధాననగరములో విజయగీతల మెప్పును, కళాకోవిదుల ఆమోదమును పొందుతూన్నది,

"... ప్రసంగములో "స్వాతంత్ర్య విజయం" అనే ఒక నాటకం సినిమాతీయడానికి వ్రాసినట్లు తెలిపినారు. ఇది కేవలం తెలుగుచిత్రంగా తయారుచేయవలసినదని, యావద్భారతభాష అయిన హిందీలోనుండడానికి తగియున్నదని చెప్పినారు.

సారస్వతార్థములు సలిపిన సేవను కళాపోషకులు, శాశ్వతరూపంలో వాటిని వెలయించడం ముఖ్యకర్తవ్యమై కనుపట్టుతుంది– భాషయే నవ్యలతపస్సు అని కవిగులగురువువాక్యం యీనవ్యకవిపట్ల సార్థకమైనది–వీరికవిత్వనుసరళమైరసాల్పమైనది ... వీరికథాంశములు నవీనములు గాకపోయినా, ప్రదర్శనోచితంగా అనుకూలపంథాలలో నడిచినవి. "చంద్రగుప్త" దేశభక్తిని, రాజనీతిని స్థాయీభావముగ జూపుచు విశ్వప్రేమను ప్రధానలక్ష్యముగ నిడుకొనినది– "ప్రభాతము" అను మాసపత్రికలో ప్రచురించిన "రావణపతనము"—రూపకము వ్యాకరణికములోనుండి వీరిరచనానైపుణ్యమును చాటుతూన్నది

స్వాతంత్ర్యహితమైన వీరిసారస్వతసేవకొలది పెటరాపెడి–ప్రజలలో ఒకఉద్బోధనము, కళలో నైపుణ్యము ... వీరి అముద్రితరూపములు కొలదిమార్పులతో చలనచిత్రములకు తగియున్నవి–కళారాధకులు యీయవకాశమును పురస్కరించుకొని వాటిని సర్వజనోపయోగకరముగ చేయుట సముచితకార్యము కాగలదు–

అంత్యాకాంక్షలు

ఆంధ్రదేశానికి ప్రధాననగరమైన బెజవాడ సమీపాన ఒకఫిలింస్టూడియోను స్వయంపోషక పద్ధతులపై నిర్మించవలెనని కృషి ప్రారంభించినారు–టెక్నిషియనులు, కవులు, దర్శకులు, నటీనటులు, అందులో భాగస్వాములుగా యుండవలెనని నిర్ణయించినారు–ఇకముందు అక్కడ తయారుచేయబడబోయెడి ఫిల్ములు పెట్టుబడిదారుల ఔదార్యముపైనను, ఆగిపోయిన్మాగ్రహముల పైనను, ఆధారపడియుండక స్వయంపోషకముగ నుండి, అంతర్జాతీయముగౌరవము తెలుగు చిత్రములకు సముపార్జింపగలశక్తి కలిగియుండవలెను–ఈ ఆశయములు హృదయ కుహరంలో నుండగనే యీప్రపంచమునువీడిపోయినాడు– అపుణ్యుడు. నిజముగను ఆటువంటిసంస్థ ఆంధ్రులగౌరవ ప్రతిష్ఠలకు తగినది: ఫిలిం స్టూడియోలు, వారి చిత్రములు, కేవలం కులతత్వముల నాధారంచేసుకొని జీవించక సార్వజనికమానవ సంప్రదాయానికి చెందిన భారతప్రజల దైనందిన జీవాన్ని, వారి ఆశయాలను, విజ్ఞానాన్ని, సంస్కృతిని నాగరలోకానికి అందజేయగలదక్షులు కలిగినసంస్థల–చిత్రాలు యిప్పుడుకావలె. అటువంటి ఉన్నతపథాలను నిశ్చయించి మార్గదర్శులయేవారు మనకు ఒకవైనా కలిగితే సన్యాలం.

కోనలుసాగ తెగిన ... యీప్రపంచం ... విఖ్యాతిపొందిన కీర్తికాయుడు

సంవత్సరము చందా
౬ హాలి రూపాయిలు
ఆరుమాసాలకు
౩ రూపాయిలు
బ్రిటిషిండియాలో
సం॥చందా
౫-౮-౦ రూప్యాలు.
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము.

గోలకొండపత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

The only Popular Paper That reaches The masses In the Dominions — Best Medium for Advertisement

Volume 15 **Hyderabad-Dn.** **Monday 3 June 1940** **Number 9**

ఖాక్సారులపై మరల కాల్పులు

ఇద్దరికి మరణము ముగ్గురికి గాయములు

సైనికుల కాపలా

లాహోరు, మే౩౧

ఖాక్సారులు గురువారం సైనికుల రక్షణ కావలసి వచ్చెను. పోలీసు సబ్ ఇన్స్పెక్టరు యాజమాన్యమున ఒక పోలీసుదళమువారిని అడగా అకస్మాత్ ఘటనలన అరెస్టుచేయబోయెను ఖాక్సారులు తమ చేతిలోనున్న పారలతో పోలీసులపైబడిరి. అంతట సబ్ ఇన్స్పెక్టరు రివాల్వరుతో మూడు తూట్లు కాల్చెను ఒక ఖాక్సారు వెంట నేమరణించెను. గాయపడిన వారిలో ఒకనికి మోస్తైన గాయము లుతగిలి ఆసుపత్రిలో మరణించెను. ఇతడొకచిల్లర రవాణాదారుడు,

కుపితమైన ప్రజాసమూహముపరిపించిన రాళ్ల దెబ్బ ముల్ల. ఊరిరు పోలీసువారు గాయపడిరి, ఖాక్సారుల పారల దెబ్బలు కొన్ని పోలీసువారికి తగిలెను

ప్రజలగుంపు సాహసించి పోలీసు అరెస్టుచేసిన ఒకనిని వారివశముచేసికొనిపోయెను. గోల్డెన్ మాస్క్ (మసీదు)నుండి కొందరు ఖాక్సారులు పోలీసుల చెరలో నున్న ఖాక్సారులకు వత్తాసుగావచ్చిరి గాని సాయుధులగు పోలీసులు వారిని కొందరు ఈసమయమున హాజరగుటచే వారు వెంటనే మసీదులోనికి జొరబడిపోయిరి తరువాత, పోలీసువారక్కడనుండి వెడలిపోయిరి. జిల్లా పోలీసు లైనులనుండి పోలీసులనుపిలిపించిరి వారు వచ్చుచున్నారు సంక్షోభము శాంతించినది.

కరాచినుండి మూల్తానుకు పోవుచున్న ౧౨ గురు ఖాక్సారులను ఖానాపూరు రైల్వేస్టేషను వద్ద అరెస్టుచేసి అడిషనల్ జిల్లా మేజస్ట్రేటు ఎదుట హాజరుపెట్టిరి.

౧౩ గురుండి ఖాక్సారుల్లపై

కేసు విచారణ

పోలీసులతో కలియబడి డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు పీ తేగారి మరణమునకు ఇద్దరు కానిస్టేబిలులమరణమునకు, సీనియరు పోలీసుసూపరింటెండెంటు గెయిన్సుఫోర్డుగారికి గాయములుతగులుటకు కారకులైరని ౧౩ గురుండి ఖాక్సారులపై నేరారోపణ స్పెషల్ మేజస్ట్రేటు ఇస్సాకు గారియెదుట లాహోరు సెంట్రలు జైలులోను విచారణకువచ్చెను.

సైనికులను పిలిపించుట

లాహోరు, మే౩౦

ఖాక్సారుల అల్లర్లు మరల చెలరేగుటవల్ల సైనికులు పిలిపింపబడిరి. వారు వచ్చి సిద్ధముగానున్నారు.

ఖాక్సారుఅల్లరుల, నణచుటలో పోలీసులు మన్నమైయుండుటవల్ల ౧౩ గురుండి ఖాక్సారుల పై కేసువిచారణ జేయుజరుగలేదు నిన్న కొలల కసమ్మతి తెలుపుటముద్రము మూసి ములు మూసివేయబడెను.

ఆంధ్రభూమి

నిన్న గాయములుతగిలిన ఖాక్సారులలోనొకడు గోల్డెనుమాస్కులో మరణించెను ఇతనితోచేర్చి కాల్పులమూలంగా మరణించినవారిసంఖ్య మూడగుచున్నది

ఇస్లామియాకాలేజి మూసివేయబడెను కాల్పుల కసమ్మతి తెలుపు నిమిత్తం విద్యార్థు లూరేగింపు జరిపిరి

నిన్న గోల్డెన్‌మాస్కులో మరణించిన ఖాక్సారును ఊరేగింపుతో తీసుకొనిపోవుటకు ఖాక్సారులు నిశ్చయించిరి గోల్డెన్‌మాస్కుచుట్టు ముసల్మానులు మూగిపోవుచున్నారు ఊరేగింపు సమయమున అల్లరిజరుగకుండ చూచుటకై నగరములో ముఖ్యమైనచోట్ల ఆయుధపాణులను కాపుంచిరి కన్నీటివాయువు నుపయోగించు దళమును ఒకదానిని సిద్ధముగానుంచిరి

ఖాక్సారుదహనం ఊరేగింపు

గోల్డెనుమసీదులో మరణించిన ఖాక్సారు శవాన్ని ఊరేగింపుతోటీసి సుమారురెండువందల మందియువకులు టోపీలుధరింపకుండ "అల్లా గీతము" పాడుచు "ఖాక్సార్ జిందాబాదు"అని కేకలు పెట్టుచు కొనిపోయిరి.

ఊరేగింపులో అంతకంతకూ ఎక్కువమంది చేరి, తుదకు సుమారు౹౫వేలమందిఅయిరి సుమారు రెండువందలమంది స్త్రీలు ముసుగులు వేసుకొని ఖాక్సారుపతకాలుధరించి ఊరేగింపువెంటనడచిరి. ఊంచీమసీదుముందర నీలాగుంబాదు మసీదుముందరకూడ, ఖాక్సారు సైనిక వందనముచేసిరి పోలీసు, మిలిటరీదళాలు ఊరేగింపుతో జోక్యంకలగజేసుకోలేదు

మరణించిన ఖాక్సారు భోపాలుసంస్థానము నుండి వచ్చినవాడు అతనిపేరు మహమ్మదు ఉస్మాను

సంస్థాన ప్రజాసేవకునిపై నిషేధము

ముమ్బారి మే ౨౯

తేస్సి సంస్థానప్రజల పరిస్థితులను గమనించి తెలుసుకొనవలసినదని జవహర్‌లాల్ గారు పంపగా శ్రీదేవసుమన్ గారు తెహ్రీ గార్వాల్ సంస్థానంవచ్చిరి ఈయన అఖిలభారతసంస్థాన ప్రజాసంఘమునకు చెందినవారు ఈయన ఏ పార్టీకిచెందినవారో నిర్ధారణగా తెలియచెయ్యనిదే సంస్థానంలో ఎక్కడాకూడ ఉపన్యాసాలు చెయ్యకూడదని ఎస్టేటువారు కోరుచు ఆజ్ఞాపించినారు దీనికి అభ్యర్థం తెలుపుచు సుమన్ గారు సమాధానం పంపిరి

తక్కినకొండపాలాలపై వ్రేశద్రోహంతో సు ను ప్రస్తుతం ముస్సోరీలో నున్నారు

అఖిలభారత వైదికపక్ష మహాసభ

కర్నూలు, మే ౨౭

అఖిల భారత వైదికపక్ష మహాసభయొక్క ద్వితీయ సమావేశము కర్నూలుజిల్లా - నందికొట్కూరు తాలూకా -మిడుతూరు గ్రామంలో గతవారము జరిగెను, ఆంధ్రదేశమునందేగాక వివిధరాష్ట్రములనుండియు, ప్రతినిధులు సమావేశమునకు హాజరైరి, ఈ జిల్లా వివిధ తాలూకాలనుండి ప్రేక్షకులు సుమారు ౧౦౦౦ మంది హాజరైరి. సమావేశము జయప్రదముగా జరుపవలెనని మద్రాసు గోవిందదాసు చతుర్భుజదాసు, పూరి గోవర్ధన మఠపీఠాధిపతియగు శ్రీ జగద్గురు శంకరాచార్యులుగార్లు సందేశమును పంపిరి

ఆహ్వాన సంఘాధ్యక్షుడగు రత్న సభాపతయ్య బి. ఏ బి యల్. గారుపన్యసించిరి. మహాసభయొక్క అధ్యక్షుడును, "వేదిక్‌వర్ల్డు" సంపాదకులును అగు డాక్టరు కె వి సుబ్బనామాత్యగారు ఉపన్యసించిరి.

వారు రాజ్యాంగములో మతమును ప్రవేశపెట్టినగాని సంఘము అభివృద్ధి చెందదని తెలిసికొనవలెనని హెచ్చరించిరి

నవీన నాగరికతను ఖండించుచు, అదినుండి పురాతనాచారములు పద్ధతులు సరియైనవి కావని క్రొత్తమార్పులు సంఘములోచేయుటకు ప్రయత్నించుచుండుట శోచనీయమనియు, వివాహ విషయములందుకూడ శాసనములుతెచ్చుట వైదిక ధర్మమునకు విరుద్ధమనియు, బాల్యవివాహ నిరోధచట్టము విడాకులచట్టము మొదలగునవి పురాతన సనాతన ధర్మమునకు విరుద్ధముగా నున్నది. గాన దానిని రద్దుచేయుటకు వైదికులందరు పూనుకొనవలెననియు హెచ్చరించిరి.

తీర్మానములు

ఈ మహాసభవారిచే యేకగ్రీవముగా ఆమోదింపబడిన తీర్మానాలలో క్రిందివి ముఖ్యములు

వైదిక మహాసభవారు సింధులో హిందూసంఘమునకు జరుగుచున్న అత్యాచారములకు వగచుచు హిందూస్థానపురాజులను, హిందూమతాధిపతులను మతమునకు జరుగు అత్యాచారమును నాశనమొనర్పవలెనని ప్రార్థించుచు తీర్మానించిరి.

కొచ్చిన్ సంస్థానములోను, హైదరాబాదు సంస్థానములోను మతసంబంధమైన తీర్మానములు తెచ్చుటకు కొందరు వ్యక్తులు చేయుప్రయత్నములను గర్హించుచు, సదరు తీర్మానములు యా శాసనసభలలో ఆమోదింపబడినప్పటికిని వాటిని వెంటనే రద్దుచేయవలెనని పైరెండు సంస్థానాధిపతులను కోరుచు తీర్మానించిరి

ఇటీవల సేలంపట్టణంలో జరిగిన హిందూ మహాసభవారు దేవాలయ ప్రవేశ చట్టమునకు సమ్మతించుచు చేసిన తీర్మానమునకు వగచుచు వారికి యీ విషయమై తమ అభిప్రాయమును తెలుపుటకు యేలాటి హక్కులేదని తెలుపుచు మహాసభవారు తీర్మానించిరి

(ఆంధ్ర పత్రిక)

సింహాళం భారతీయుల దుర్గతి

తెలంగాణా రైతుల కష్టములు

ఆంధ్రమహాసభవారు చేయదలచిన సౌకర్యములు

హైదరాబాదు(గకర్)తేదీ ౨౭

ఆంధ్రమహాసభ దేశీయుల కష్టనష్టములను అరసికొనుచు వాటినివారణకై చేయుచున్న ప్రయత్నములు దేశీయులకు తెలియును, సంవత్సరమున కొకసారి మహాసభను అనివార్య ప్రయాసముల కోర్చి ఏదో యొక జిల్లాలో సమావేశపరచుచున్నది జిల్లామహాసభలుకూడ వరుసగాజరుగుస్థితిలోనికివచ్చినవి ఈమహాసభలలో రానురాను ఎక్కువగా రైతులు వ్యవసాయదారులకు సంబంధించినసమస్యలకే ప్రాముఖ్యము వచ్చుచున్నది యథార్థమున మనదేశము వ్యవసాయదేశమైనందున రైతుసమస్యలే ఎక్కువగానుండటసహజమే అన్నిజిల్లాలలో జిల్లాసంఘములు స్థాపనలోనికి వచ్చి ఆయాజిల్లాసమస్యల ప్రసక్తినిపనిచేయుచున్నవి ఆయినను దేశీయులు ముఖ్యముగా రైతులు యీసంస్థలను తమ లాభమునకు అంతగా ఎక్కువ ఉపయోగించుకొనుటలేదు రైతులకున్న యిబ్బందులలో రెండువిధములు ఒకటి సిద్ధాంతరీత్యా ప్రభుత్వపు పాలసీసంబంధించినవి ఈసమస్యలకు మనము చేయుచున్న తీర్మానములు మొదలు యుపయుక్తమైనవి రెండవ దినసరిగా ఇబ్బందులు వున్న ప్రస్తుతపు గిస్తీలు, చట్టములను ఆయాస్థానికోద్యోగులు సరిగా పాలింపక లేక తప్పుటఅన్యాయములవల్ల ఆగరాలో కలుగుచున్నకష్టములు ఈలాంటివి సంభవించినపుడు క్రమపద్ధతులనైన కచ్చహరీలలో మురాఫాలుచేయుట తప్ప వేరేగత్యంతరములేదు. ఉదాహరణార్థము జమాబంది అవులియాతులను చూచినచో మురాఫాలు చేయవలసియుంటుంది. ఒక బీదరైతు నకలుతీసుకొని జిల్లా చేరికొల్లి వకీలును నియమించుకొని మురాఫా చేయవలెనన్న ఎంతకష్టతరమో వ్యవహార అనుభవమున్నవారికి తెలిసినవిషయమే. ఈవిషయమును గమనించి జిల్లాసంఘములద్వారా నక ఏర్పాటుచేయించవలెనని, ఈలాటి పరిస్థితికలిగిన రైతులు తమ వ్యవహారములను జిల్లాసంఘములకు తెలిపి తమ తమ వకాలతునామా ఫారములను పంతకములతో పంపిన జిల్లాసంఘమువారే వకీలు తెప్పించుకొని జిల్లాలో మురాఫాలుచేయించి, న్యాయబద్ధమైన తీర్పులుచేయించే ఏర్పాటు చేయుదురు. ఈవిషయములను రైతులంగమనించి లాభముపొందుదురని నమ్ముచున్నాము,

ఆంధ్రమహాసభా స్థాయి సంఘము సుల్తాన్‌బజారు, హైదరాబాదు } చిక్కేపల్లి రామచంద్రరావు కార్యదర్శి